ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక
జిల్లా అనుబంధం
శనివారం,మార్చి,21,2026 పేజీలు : 8

## వీధి కుక్కల దాడిలో 16 మందికి గాయాలు

దుబ్బాక మార్చి 20 (ప్రజాదర్బార్)దుబ్బాక మున్సిపల్ పరిధిలో వీధి కుక్కల దాడిలో 16 మందికి తీవ్ర గాయాలైన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. విచ్చలవిడిగా విహారం చేస్తూ చిన్నపిల్లలపై, వృద్ధులపై దాడి చేస్తున్నాయి. కానీ మున్సిపల్ అధికారులు ముద్దు నిద్ర వస్తున్నారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్నామంటున్న మున్సిపల్ అధికారులు పేదల ప్రాణాలు పోయేదాకా పట్టించుకోవడం లేదు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని 16 మందిపై వీధి కుక్కలు దాడి చేయడంతో అనారోగ్యానికి బాధితులు గురయ్యారు. ఇప్పటికైనా అధికారులు, ఇటీవల ఏర్పడిన పాలకవర్గం పట్టించుకుని వీధి కుక్కల బారిన పడకుండా ప్రజలను, చిన్నారులను కాపాడాలని పలువురు కోరుతున్నారు.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణా పనులల్లో వేగం పెంచాలి: జిల్లా కలెక్టర్





ములుగు,మార్చి 20(ప్రజాదర్బార్): సామాజిక ఆరోగ్య కేంద్రానికి వైద్య సేవల కొరకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, సిబ్బంది సమయపాలన పాటించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఏటూరు నాగారం లోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సామాజిక ఆరోగ్య కేంద్రం లోని గదులను, వార్డులను, అటెండెన్స్ రిజిస్టర్ ను, లాబ్, మెడికల్ స్టార్ గది, లేబర్ రూమ్ పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. అదేవిధంగా వార్డులలో చికిత్స పొందుతున్న రోగుల వివరాలను, వారికి అందుతున్న వైద్య సేవలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 14 సంవత్సరాలు నిండిన బాలికలు హెచ్పీవీ వ్యాక్సిన్ వేసుకోవాలని గర్భాశయ క్యాన్సర్ నివారణకు ఇది ఒక మంచి అవకాశం అని తెలిపారు.ఇప్పటివరకు హెచ్ పి వి వ్యాక్సినేషన్ సామాజి ఆరోగ్య కేంద్రంలో ఎంతమందికి ఇవ్వడం జరిగిందని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల నిబద్ధతతో వ్యవహరించాలని,నిత్యం రోగులకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని,వైద్యులు,సిబ్బంది విధుల పట్ల నిబద్ధతతో వ్యవహరించాలని,నిత్యం రోగులకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని, సామాజిక ఆరోగ్య కేంద్రంలో రిపేర్లు గాని ఇతర పనులు ఏమైనా ఉన్నట్లయితే అంచనా వేసి ములుగు జిల్లా కార్యాలయానికి పంపించాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని వివిధ దశలలో నిర్మాణం లో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల లను పరిశీలించి వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఇళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా చూడాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వైద్య విధాన పరిషత్ డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్ ఫర్ హెల్త్ సర్వీసెస్ డాక్టర్ జగదీశ్వర్, సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరిండెంట్ డాక్టర్ సురేష్, ఏటూరు నాగారం సర్పంచ్ శ్రీలత, ప్రజా ప్రతినిధులు, ఇతర ఆరోగ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.14 సం" రాలు సంవత్సరాలు నిండిన బాలికలు హెచ్పీవీ వాక్సిన్ గర్భాశయ క్యాన్సర్ నివారణకు ఇది ఒక మంచి అవకాశం అని తెలిపారు. ఇప్పటివరకు హెచ్ పి వి వ్యాక్సినేషన్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఎంతమందికి ఇవ్వడం జరిగిందని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల నిబద్ధతతో వ్యవహరించాలని,నిత్యం రోగులకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని, వైద్యులు,సిబ్బంది విధుల పట్ల నిబద్ధతతో వ్యవహరించాలని,నిత్యం రోగులకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని,సామాజిక ఆరోగ్య కేంద్రంలో రిపేర్లు గాని ఇతర పనులు ఏమైనా ఉన్నట్లయితే అంచనా వేసి ములుగు జిల్లా కార్యాలయానికి పంపించాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని వివిధ దశలలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లలను పరిశీలించి వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఇళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా చూడాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వైద్య విధాన పరిషత్ డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్ ఫర్ హెల్త్ సర్వీసెస్ డాక్టర్ జగదీశ్వర్, సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరిండెంట్ డాక్టర్ సురేష్, ఏటూరు నాగారం సర్పంచ్ శ్రీలత, ప్రజా ప్రతినిధులు, ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## పరీక్షా కేంద్రంలోకి మొబైల్ ఫోన్ లు అనుమతించరాదు.:జిల్లా కలెక్టర్



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 20 (ప్రజా దర్బార్ ): పరీక్షా కేంద్రాల్లో ఎట్టి పరిస్థితులోనూ మొబైల్ ఫోన్లు అనుమ తించరాదని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత అధికారులను ఆదేశించారు.పదో తరగతి పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శుక్రవారం సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. జిల్లాలో పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలో నియమ నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని, భద్రతా ఏర్పాట్లు పటిష్టంగా ఉండాలని పోలీస్ శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షలు ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:30 వరకు చీఫ్ సూపరింటెండెంట్ పర్యవేక్షణలో కచ్చితంగా నిర్వహించాలని, పరీక్ష ప్రారంభానికి ముందు సిబ్బందితో సమన్వయ సమావేశం నిర్వహించి అవసరమైన సలహాలు, సూచనలు తెలియజేయాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో ఎవరైనా మొబైల్ ఫోన్‌తో కనిపిస్తే, సంబంధిత చీఫ్ సూపరింటెండెంట్‌పై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే సస్పెన్షన్ విధించబడుతుందని హెచ్చరించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో తప్పనిసరిగా క్లాక్ రూమ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఉపాధ్యాయులకు ఎఫ్ఆర్ఎస్ వ్యవస్థ లేకపోవడంతో పరీక్షా కేంద్రాలకు మొబైల్ ఫోన్లు తీసుకురావాల్సిన అవసరం లేదని తెలిపారు. అలాగే మహిళ ఇన్విజిలేటర్లు హ్యాండ్ బ్యాగ్స్‌ను పరీక్ష కేంద్రాల్లోకి తీసుకురాకూడదని స్పష్టం చేశారు. పరీక్ష ప్రారంభానికి ముందు టాయిలెట్స్ మరియు బెంచీలను పూర్తిగా తనిఖీ చేయాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, కస్టోడియన్లు, సిబ్బంది తమ విధులను అత్యంత అప్రమత్తంగా నిర్వహిస్తూ కట్టుదిట్టంగా తనిఖీలు చేపట్టాలని సూచించారు. పరీక్షా కేంద్రంలో పనిచేసే సిబ్బంది ఒకసారి కేంద్రంలోకి ప్రవేశించిన తరువాత తిరిగి బయటకు వెళ్ళకూడదని తెలిపారు. ప్రశ్నపత్రాల బాధ్యతలో ఉన్న ఇన్విజిలేటర్ పరీక్ష పూర్తయ్యే వరకు సీసీటీవీ పర్యవేక్షణలోనే ఉండాలని తెలిపారు. మిడ్ డే మీల్స్ సిబ్బందికి కూడా మొబైల్ ఫోన్లు అనుమతించరాదని, పోలీస్ సిబ్బంది కూడా ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకురాకూడదని ఆదేశించారు. ఇప్పటివరకు పరీక్షలు విజయవంతంగా నిర్వహించబడినట్లు తెలిపారు. రాబోయే పరీక్షల్లో వంద శాతం హాజరు, ఉత్తీర్ణత సాధించేందుకు ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించి మార్గనిర్దేశం చేయాలని సూచించారు.

# జై శ్రీరామ్! గ్రామ రథాలలో ఘనంగా శ్రీ సీతారా మచంద్ర స్వామి వారి బ్రహ్మోత్సవాలు :15 రోజుల వరకు ఘన ఉత్సవాలు



రామారెడ్డి, 20 మార్చి, ( ప్రజాదర్బార్ ) : రామారెడ్డి మండలం, గ్రామరథాల ఉత్సవాలు ప్రతి ఏటా లాగే ఈసారి జై శ్రీరామ్ మంత్రనాదా లతో ఘనంగా జరగనున్నాయని ఆలయ చైర్మన్ రంగు రవీందర్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాన భక్తులు మాట్లాడుతూ, గ్రామ రథాలలో శ్రీ సీతారా మచంద్ర స్వామి , శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి బ్రహ్మోత్స వాలు ఘనంగా జరగనున్నాయని తెలిపా రు. పటేల్ల రాజిరెడ్డి బ్రదర్స్ ఆధ్వర్యంలో ఈ పవిత్రోత్స వాలు మార్చి 19న గురువారం నుంచి ఏప్రిల్ 4న శనివారం వరకు నిర్వహించ బడతాయని అ న్నారు. స్థానిక ప్రజలు, భక్తులు ఈ ఉత్సవాలకు సం తోషంగా సిద్ధమవుతున్నారు. ఈ బ్రహ్మోత్స వాలలో ప్రధాన కార్యక్రమాలు ఆకట్టు కుంటాయని అన్నారు. మార్చి 27న శుక్రవారం శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం కనుల విందుగా జరుగనుం దన్నారు. ఈ కళ్యాణోత్సవం గ్రామంలో ఆనంద కార్యక్రమాలతో జరుగుతాయన్నా రు 28న శనివా రం రాత్రి గరుడ సేవ, నరనంది పల్లకి సేవ భక్తుల కు దర్శనం అవుతుందన్నారు. మార్చి 30న సోమ వారం శ్రీ పార్వతీపరమేశ్వరుల కళ్యాణ మ హోత్సవం జరగనుంది. ఏప్రిల్ 2న గురువారం ఉద యం 5 గంటలకు రథోత్సవం భక్తులచె నిర్వహిం చబడుతుం దన్నారు. ఇవి గ్రామ ప్రజలకు ఆధ్యాత్మిక ఆనందాన్ని ప్రసాదిస్తాయన్నా రు. ఉత్సవాల సమయంలో ఉదయం 10 గంటల నుంచి అన్నప్రసాద వితరణ జరుగుతుందని తెలిపారు. అందరూ పాల్గొనేలా పటేల్ల రాజిరెడ్డి బ్రదర్స్ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తామని చెప్పారు. ఓం నమః శివాయ మంత్రాలు గంభీరంగా వినిపించు కుంటూ, ఈ ఉత్సవాలు గ్రామంలో ఐక్యత, భక్తి భావాలను పెంచుతాయి. ఉత్సవ కమిటీ అధ్యక్షులు, రాజ్యనిర్వ హణాధికారి, సభ్యులు, సమస్త గ్రామ ప్రజలు అందరినీ ఈ పవిత్రోత్సవాలకు హృదయ పూర్వకంగా ఆహ్వానిస్తున్నా రు. ఈ బ్రహ్మోత్సవాలు గ్రామ రథాల చరిత్రలో మరింత గొప్పగా నిలిచిపో తాయని స్థానికు ల ఆశీస్సులతో, పరిసమిష్టి కార్యక్ర మాలు జరుగు తాయన్నారు. జై శ్రీరామ్! ఓం నమః శివాయ! ఉత్సవాలలో పాల్గొని దేవుని కృపకు పాత్రులు కాగలరని పిలుపుని చ్చారు.

# మిషన్ భగీరథ కొత్త లైన్ పనులను ప్రారంభించిన -గ్రామ సర్పంచ్ పి. వినోద్ కుమార్



మల్దకల్ మార్చి 20 (ప్రజాదర్బార్ ): జోగులాంబ గద్వాల జిల్లామల్దకల్ మండలం ఎల్కూర్ గ్రామంలో గుర్రం బావి రోడ్డు, ఉప్పరి కాలనీ కలి కాలనీల కు మిషన్ భగీరథ కొళాయిలు లేక నీటికోసం చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నేడు మిషన్ ఎదుర్కొం టున్న సమస్యలపైనేడు భగీరథ కొత్త కొళాయిలు కోసం పను లను గ్రామ సర్పంచ్ వినోద్ కుమా ర్ ప్రారంభిం చడం జరిగింది. ఈ సందర్భంగా ఆ కాలనీ వాసులు ఇన్ని సంవత్సరాలనుండి నీటి కోసం పడ్డ కష్టాలు నేటితో తీరు తున్నాయి అని సంతోషం వ్యక్తం చేయడం జరిగింది. అలాగే గ్రామ సర్పంచ్ గారు వినోద్ కుమార్ మాట్లాడాతూ వేసవి కాలం లో గ్రామంలో ఎవరు కూడా నీటి కోసం ఇబ్బందులు పడకూడదు అని రేవంత్ రెడ్డి సర్కార్ ఈ పనులను మంజూరు చేయడం జరిగింది. గ్రామ ప్రజలందరూ పనులను మంజూరు చేసి మా కష్టాలను తీర్చిన ముఖ్య మంత్రి కి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. వార్డు నెంబర్లు సుందర్, వెంకట్రాములు, మల్లేష్, బుచ్చన్న, రాముడు, ము నెప్ప,మల్దకల్,రామాం జనేయులు, యువకులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో పశువైద్య శిబిరం



పరకాల ప్రజాదర్బార్ మార్చి20:హన్మకొండ జిల్లా పరకాల నియోజకవర్గం పరకాల మండలం పోచారం గ్రామంలో వ్యవసాయ మార్కెట్ ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరాన్నీ శుక్రవారం ఏర్పాటు చేసారు..రైతులకు వ్యవసాయంతో పాటు పశువులు కూడా ఎంతో కీలకం రైతుల ఎదుగుదలకు కారణమైన పశువులకు వైద్యసేవలు అందించటం చాలా ముఖ్యమని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి తెలిపారు. అనంతరం పశువులకు మందులు టీకాలు సమకూర్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి,మార్కెట్ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్,మార్కెట్ సూపర్వైజర్ వేణు గోపాల్, గ్రామ సర్పంచ్ పెంతల మధుకర్,ఉపసర్పంచ్ కొలపాక చందు,డాక్టర్స్ వినయ్,శ్రీరామ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ బిడిమే రాజయ్య,పెండ్యాల కుమారస్వామి, దాసరి బిక్షపతి, బొమ్మకంటి రుద్రమదేవి చంద్రమౌళి గ్రామ పెద్దలు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చందనవెల్లిలో ఘనంగా కవి సమ్మేళనం



చేవెళ్ల, మార్చి 20(ప్రజాదర్బార్ ): గ్రామంలో నిర్వహించిన కవి సమ్మేళనం సాహిత్య రసికులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా 15 మంది ప్రముఖ కవులు, రచయితలను సర్పంచ్ శ్రీమతి చేవెళ్ల నవనీత స్వామి మెమొంటోలు, శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సమాజంలో సాహిత్యానికి విశిష్ట స్థానం ఉం దన్నారు. కవులు సమాజానికి మార్గదర్శకులని, వారి రచనలు యువతకు స్ఫూర్తినిస్తాయని పేర్కొ న్నారు. గ్రామ స్థాయిలో ఇలాంటి కార్యక్ర మాలు నిర్వహించడం ద్వారా సాంస్కృతిక విలువలు పరిరక్షించబడతాయని తెలిపారు. కార్యక్ర మంలో స్థానిక ప్రజలు, సాహిత్యాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# టీడబ్ల్యూజేఎఫ్ తుంగతుర్తి కమిటీ తరుపున ఘనంగా సన్మానం

తుంగతుర్తి,(ప్రజాదర్బార్) తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) తుంగతుర్తి నియోజకవర్గ సమావేశం తుంగతుర్తి పట్టణంలోని రిటైర్డ్ టీచర్స్ భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి మండల అధ్యక్షుడు గుండగాని రాము అధ్యక్షతన సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు పాల్వాయి జానయ్యను, ఘనంగా సన్మానించడం జరిగిందిఈ సందర్భంగా టీడబ్ల్యూజేఎఫ్ తుంగతుర్తి మండల అధ్యక్షుడు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాడే వ్యక్తి జిల్లాకు దొరకడం సంతోషకరమని అన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన జర్నలిస్టులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల ఐక్యత, సంఘ బలోపేతం, హక్కుల పరిరక్షణ కోసం తన వంతు కృషిని పూర్తిస్థాయిలో అందిస్తానని అన్నారు. యూనియన్ మరింత బలోపేతం కావడానికి అందరినీ కలుపుకొని ముందుకు సాగుతానని స్పష్టం చేశారు. అదేవిధంగా నియోజకవర్గ అధ్యక్షునిగా ఇరువు సైదులుని ఎన్నుకోవడం సంతోషంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఒరుగంటి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు వంగాల వెంకన్న, ప్రభాకర్ మండల ఉపాధ్యక్షులు రామకృష్ణ, సీనియర్ జర్నలిస్టులు తడకమల్ల సురేష్, యాకన్న, షేక్ జానీ, ఎనగందుల అశోక్ తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.



# చావుదార్ చెరువు పోరాటం చారిత్రాత్మకం..!

హుస్నాబాద్, మార్చి 20 (ప్రజాదర్బార్) చావుదార్ చెరువులోని తాగునీటి కోసం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చేసిన పోరాటం ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన చారిత్రాత్మక రోజు అని కౌన్సిలర్ గాదెపాక రవీందర్ అభివర్ణించారు. మహారాష్ట్ర మహద్ పట్టణంలో చౌదర్ చెరువులోని నీటిని డా. బాబాసాహెబ్ అంబేద్కర్ 1927 మార్చి 20న దళితులకు త్రాగే అవకాశం కల్పించాడు. ఈ చారిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకొని హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో జన జాగృతి కళా సమితి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ గాదెపాక రవీందర్ మాట్లాడుతూ భారతదేశంలో అంతులేని అంటరానితనం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాచీన కాలం నుండి ఇప్పటిదాకా దళితులను బడికి, గుడికి దూరంగా ఉంచి, వివక్ష చూపుతున్నారని అన్నారు. ప్రకృతి ప్రసాదించిన త్రాగునీటిని కూడా దళితులకు దక్కకుండా చేశారని అన్నారు. చౌదార్




చెరువు నీళ్ల కోసం అంబేద్కర్ చేసిన పోరాటం ఆత్మగౌరవ నినాదం అని పేర్కొన్నారు. ఆ స్ఫూర్తితో దళిత, బహుజనులందరూ ఏకమై రాజ్యపాలన దిశగా ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జన జాగృతి కళాసమితి అధ్యక్షుడు ముక్కెర సంపత్ కుమార్, దళిత బహుజన ప్రజాసంఘాల నాయకులు కొయ్యడ కొమురయ్య, వెన్న రాజు, బోయిని రాజమల్లయ్య, బుర్ర శ్రీనివాస్, భాస్కర్ నాయక్, ఆరె కిషోర్, బెజ్జంకి విశ్వనాథం, పొన్నాల వినోద్ కుమార్, కోతి దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రేయాస్ పురస్కారం పొందిన సత్తుపల్లి ప్రముఖులు

సత్తుపల్లి మార్చి 20, ప్రజాదర్బార్ న్యూస్ :పరాభవ ఉగాది పర్వదిన సందర్భంగా శ్రేయాస్ మీడియా సంస్థ నుండి సత్తుపల్లి పట్టణానికి చెందిన ముగ్గురు ప్రముఖులు మూడు రంగాలలో ఉగాది పురస్కారాలు పొందిన వారిలో ఉన్నారు.గురువారం ఖమ్మం పట్టణ కేంద్రంలో అత్యంత వైభవంగా జరిగిన ఈ వేడుకలో శ్రేయాస్ సంస్థ అధినేత గండ్ర శ్రీనివాస్ తోపాటు సినీరంగ ప్రముఖ హీరోయిన్ మీనాక్షి చౌదరి,గాయనీ గాయకులు సునీత,ధనుంజయ్,బుల్లితెర నటీనటులు నిరుపమ్,మంజుల తదితరులు పాల్గొన్నారు.సత్తుపల్లి పట్టణ ప్రముఖులు జి.వి.లింగారెడ్డి పేద విద్యార్థుల విద్యాదాతగా,ఉత్తమ కళాశాల అధినేతగా



జి.వి.లింగారెడ్డి, ఎన్.రాజేశ్వరరావు రాష్ట్ర స్థాయి ఉత్తమ విద్యాధికారిగా,సాహిత్య విభాగం నుండి జాతీయ అవార్డు గ్రహీత బి.మధుసూదన రాజు ఉగాది పురస్కారాలు పొందిన వారిలో ఉన్నారు.

# వెల్దండ మండలంలో అభివృద్ధి పనులపై అదనపు కలెక్టర్ సమీక్ష

వెల్దండ మర్చి 20 (ప్రజాదర్బార్ )మండలం, చౌకనపల్లి గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద సాగు చేస్తున్న మునగ తోటను అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) జి.వి. శ్యాం ప్రసాద్ లాల్ శుక్రవారం పరిశీలించారు. తోట నిర్వహణ, మొక్కల పెరుగుదల, నీటి వినియోగం వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించి, రైతులకు మరింత సాంకేతిక మార్గదర్శకత అందించాలని అధికారులకు సూచించారు.అనంతరం బొల్లంపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించిన క్యాటిల్ షెడ్‌ను సందర్శించి, పశుసంవర్ధక కార్యకలాపాలకు ఇది ఉపయోగకరంగా ఉండేలా నిర్వహణపై దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. అలాగే గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించి, పనుల నాణ్యతను కాపాడుతూ, నిర్దేశిత గడువులోగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.గుండాల గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించిన సాముహిక మరుగుదొడ్ల సముదాయమునును పరిశీలించారుఈ సందర్భంగా గ్రామస్థులతో మాట్లాడిన ఆయన, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. పనుల్లో పారదర్శకత, నాణ్యత, సమయపాలన పాటించడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఓ, ఎంపీడీవో, ఎంపీవో, ఈసీ, టిఏలు మరియు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# వట్‌పల్లి గ్రామంలో సీసీ రోడ్డు పనుల ఘన ప్రారంభం



వట్‌పల్లి, మార్చ్ 20 (ప్రజాదర్బార్): గ్రామాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందనే సంకల్పంతో వట్‌పల్లి గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ఈరోజు ఘనంగా ప్రారంభమయ్యాయి. రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ దామోదర్ రాజనర్సింహా గారి ఆదేశాల మేరకు, సర్పంచ్ రవీందర్ గారి ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ గుడి సమీపంలో రూ. 10 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ అహమ్మద్ హుసేన్, మాజీ యూత్ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, వర్డ్ మెంబర్ బగ్లీ ఇస్మాయిల్, నర్సింహా గౌడ్, యాదయ్య, గౌడ సంగమ్ నాయకులు, గ్రామ సీనియర్ నాయకులు, యువనాయకులు తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఈ రోడ్డు పనులు ఎంతో దోహదపడతాయని గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఆత్రం సుశీల నియామకం

బోథ్, ప్రజాదర్బార్, మార్చ్,20 బోథ్ మండలం బాబేర గ్రామానికి చెందిన ఆత్రం సుశీలను కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించారు. ఈ విషయాన్ని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ గురువారం అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా ఆత్రం సుశీల మాట్లాడుతూ, జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. మహిళలకు పార్టీలో ప్రాధాన్యత ఇస్తూ జిల్లా స్థాయిలో తనకు అవకాశం కల్పించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, జిల్లా అధ్యక్షుడు నరేష్ జాదవ్‌లకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.



# అన్ని వర్గాల ప్రజలకు పెద్దపీట వేసిన రాష్ట్ర బడ్జెట్..!

# బడ్జెట్లో గిరిజనుల సంక్షేమానికి రూ.12,600 కోట్లు కేటాయింపు.

## రాష్ట్ర బడ్జెట్ పై హర్షం వ్యక్తం చేసిన గిరిజన కాంగ్రెస్ నేత డి.టి నాయక్

హుస్నాబాద్ మార్చి 20 ప్రజాదర్బార్ రాష్ట్ర బడ్జెట్లో గిరిజనుల సంక్షేమానికి 12600 కోట్లు కేటాయించిన రాష్ట్ర ముఖ్యమంత్రి సహచర మంత్రివర్గానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర గిరిజన నేత బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షులు ధరావత్ తిరుపతి నాయక్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జనరంజక బడ్జెట్ ను ప్రవేశపెట్టిందని అన్ని వర్గాల ప్రజలకు పెద్దపీట వేస్తూ సంక్షేమానికి అత్యధిక నిధులు కేటాయించడం హర్షించదగ్గ విషయమని ఆయన అన్నారు. తెలంగాణ ప్రభుత్వం గిరిజనుల సంక్షేమం కోసం రాష్ట్ర బడ్జెట్‌లో రూ.12,600 కోట్లు కేటాయించిందని, ఈ నిధులను 'ఇందర సౌర గిరి జల వికాసం' పథకం ద్వారా ఖర్చు చేయనుంది. ఈ పథకం ద్వారా 100 శాతం సబ్సిడీతో సోలార్ పంపు సెట్లను అందించి, ఆరు లక్షల ఎకరాల పోడు భూముల్లో తోటల పెంపకాన్ని ప్రోత్సహించి, 2.10 లక్షల గిరిజన రైతులకు లబ్ధి చేకూర్చనున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రకటించారని అచ్చంపేటలో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభమైన ఈ పథకాన్ని అధ్యయనం చేసి రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తామని అనడం ఎంతో సంతోషకరమైన విషయమని డి.టి నాయక్ అన్నారు.



# అక్రమంగా దేశదారు తరలిస్తున్న ముగ్గురి అరెస్ట్..

# వివరాలు వెల్లడించిన ఎక్సైజ్ సీఐ విజేందర్..

ప్రజాదర్బార్ ఆదిలాబాద్ ప్రతినిధి మార్చి20: మహారాష్ట్ర నుంచి అక్రమంగా దేశ్ దారు ను తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ సిఐ రేండ్ల విజేందర్ తెలియజేశారు. ఈ మేడకు ఆదిలాబాద్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితులను ప్రవేశపెట్టి వివరాలు వెల్లడించారు. ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలంలోని కు చ్ లాపూర్ గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు మహారాష్ట్ర నుంచి కుచ్ లాపూర్ గ్రామానికి అక్రమంగా దేశ దారుణం తరలిస్తున్న క్రమంలో శుక్రవారం ఏసీ ఎన్ఫోర్స్మెంట్ ఆదిలాబాద్ డి టి ఎఫ్ ఆదిలాబాద్ వారు సంయుక్తంగా నిర్వహించిన దాడులలో సుమారు 5,680 విలువ కలిగిన 90 ఎంఎల్ పరిమాణంగల



142 దేశదారు మద్యం బాటిల్లను నిందితులనుంచి స్వాధీనం చేసుకున్నట్లు తెలియజేశారు. మహారాష్ట్ర నుంచి తలమడుగు మండలంలోని కుచ్ లాపురం గ్రామానికి దేశదారును తరలిస్తున్న వారిలో యాకర్ పెల్లి నాగన్న పేటకులే లక్ష్మణ్ కాంపెల్లి రవీందర్ లు ఉన్నారని అన్నారు. సదరు వ్యక్తులపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ ఆదిలాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ తెలిపారు ఎవరైనా దేశదారు మద్యం రవాణా చేసిన, విక్రయాలు జరిపితే కేసులు నమోదు చేసి జైలుకు తరలించడం జరుగుతుందని హెచ్చరించారు.

# సంఘ బలోపేతానికి కృషిచేసే నాయకత్వానికే అవకాశం

# -అఖిలభారత యాదవమహాసభ కమిటీలు రద్దు..

జిల్లాప్రతినిధి పెద్దపల్లి,మార్చి20(ప్రజాదర్బార్): అఖిల భారత యాదవ మహాసభ బలోపేతానికి పాటుపడే వారికే నాయకత్వ పగ్గాలు అప్పగిస్తామని పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సందనవేని రాజేందర్ అన్నారు. యాదవ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులతో కలిసి ట్రస్ట్ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాజేందర్ మాట్లాడుతూ, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు మేకల మల్లేశం యాదవ్ ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లాలోని మండల కమిటీలను రద్దు చేస్తూ పత్రికా ప్రకటన చేశారు. ఏప్రిల్ 10నుండి 13మండల కమిటీలను ఎంపిక చేస్తామని, వీటితో పాటుగా మహిళ, యువత, యోప విభాగాలను కూడా ఎంపిక చేస్తామన్నారు. యాదవ విద్యార్థి వసతిగృహానికి జిల్లా అధ్యక్షులు మేకల మల్లేశం యాదవ్ రూ.40లక్షలు విరాళం ప్రకటించిన సందర్భంగా యాదవ సంఘం తరఫున, జిల్లా యాదవుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో ఉన్న యాదవ వ్యాపారస్తులు, కాంట్రాక్టర్లు, ఎన్నారైలు, ఉద్యోగులు, అన్ని




వర్గాల యాదవ కుల బాంధవులు భవనానికి సహకరించి విరాళాలను అందించాలని కోరారు. అనంతరం యాదవ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మారం తిరుపతి యాదవ్ మాట్లాడుతూ, యాదవ చారిటబుల్ ట్రస్ట్ గత పదేళ్ళుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, పేద ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. మార్చి 31లోగా సభ్యత్వం పొందాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో నాయకులు చిలారపు పర్వతాలు యాదవ్, ట్రస్ట్ ఉపాధ్యక్షులు, పెగడ రమేష్, గొడుగు రాజ్ కుమార్, ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి వేల్పుల నాగరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు గుంపుల ఓదెల, బత్తిని లక్ష్మణ, మారం వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# గోడకొండ్లలో బైక్ దొంగ పట్టుబాటు




చింతపల్లి, మార్చి 20 (ప్రజాదర్బార్ ): చింతపల్లి మండలంలోని గోడకొండ్ల మాల్ వెంకటేశ్వర నగర్‌లో బైక్ దొంగతనానికి యత్నించిన ఓ వ్యక్తిని స్థానికులు అప్రమత్తంగా పట్టుకున్నారు. గురువారం జరిగిన ఈ ఘటనలో, అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తి బైక్ దొంగతనం చేస్తుండగా గమనించిన స్థానిక ప్రజలు వెంటనే స్పందించి అతన్ని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం చింతపల్లి పోలీస్ స్టేషన్ సిబ్బందికి అప్పగించారు. పోలీసులు ఆ వ్యక్తిని స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇదిలా ఉండగా, పట్టుబడిన ఈ వ్యక్తి ఇంతకుముందు కూడా ఇతర ప్రాంతాల్లో దొంగతనాలకు పాల్పడి ఉండవచ్చని స్థానిక ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

# ఈనెల 26న నాగర్కర్నూల్ టౌన్ లో ఉచిత కంటి ఆపరేషన్ చికిత్స శిబిరం

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి మార్చి 20 (ప్రజాదర్బార్) నాగర్కర్నూల్ జిల్లా కేంద్రంలో జిల్లావైద్యఆరోగ్య శాఖ,జిల్లా అందత్వ నియంత్రణ సంస్థ వారి ఆధ్వర్యంలో ఈనెల 26న గురువారం నాడు ఉదయం 9నుండి 12గంటల వరకు ఉచిత కంటి చికిత్స శిబిరము నిర్వహిస్తున్నట్లు నాగర్ కర్నూలు ఆప్తాలమిక్ అధికారి కొత్త బాలాజీ తెలిపారు.నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ భవనం లోని గదినెంబర్ 102లో కంటిశిబిరం ఉదయం 9 నుండి 12గంటల వరకు వచ్చిన రోగులకు కంటి పరీక్షలునిర్వహిస్తున్న ట్లుతెలిపారు. శిబిరంలో రోగులకు ప్రత్యేక కంటి పరీక్ష లు,సాధారణ పరీక్షలు నిర్వహించి, అందులో అవసరమైన వారికి,క్యాటరాక్టు పొర గలవారికి ఉచితంగా కంటిఆపరేషన్లు మహబూబ్ నగర్ఏనుగొండ లయన్ రామ్ రెడ్డి కంటిఆసుపత్రిలో నిర్వహించ నున్నట్లు తెలిపారు. రోగులకు ప్రత్యేకఅంబులె న్సద్వారఏ నుగొండకు పంప నున్నట్లుతెలిపారు. రోగులు ముందుగా బి.పి,షుగర్పరీక్షలుచేసు క్నొనిరిపోర్టువెం టతెచ్చు కోవాలనితెలిపారు. ఈ ప్రాంత రోగులు ఆధార్ కార్డు,రే షన్ కార్డు,ఓటర్ కార్డు,ఏదేని గుర్తింపు కార్డు జిరాక్స్ కాపీ, ఫోన్ నెంబర్ ని తమవెంట తెచ్చు కోవా లని తెలిపారు. వివరాలకు 9440876556, 73869 40 480 లో సంప్రదించాలన్నారు.



# ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌కు ప్రభుత్వ విప్ రావడంతో సంబరాలు

## ఇల్లందకుంటలో కాంగ్రెస్ శ్రేణుల ఆనందోత్సాహం

హుజురాబాద్/ ఇల్లందకుంట ప్రతినిధి, మార్చి 20 (ప్రజాదర్బార్): తెలంగాణ పీసీసీ ఉపాధ్యక్షులు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌కు విప్ బాధ్యతలు రావడంతో ఇల్లందకుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సంబరాలు నిర్వహించారు. కరీంనగర్ జిల్లా ఫిషర్‌మెన్ చైర్మన్ బండి మల్లేష్ ఆధ్వర్యంలో బాణసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేసి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు బండి మల్లేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తను గుర్తించి ఉన్నత స్థానాలకు తీసుకెళ్తుందని పేర్కొన్నారు. బల్మూరి వెంకట్ పార్టీ కోసం ఎన్నో కష్టకాలాల్లో పని చేశారని, ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేని సమయంలో హుజురాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా కార్యకర్తలకు అండగా నిలిచి పలు పోరాటాలు నడిపారని గుర్తుచేశారు. ప్రభుత్వం మరిన్ని ఉన్నతమైన పదవులు




ఇవ్వాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వంగ రామకృష్ణ, సర్పంచ్ గడ్డి శ్రీనివాస్, ఉప సర్పంచ్ అరెల్లి రమేష్, గుండారపు సాయికుమార్, యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి మంకు ఐలయ్య, ధంసాని కిరణ్, పెద్ది అభి, జక్కు కుమార్, పరకాల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ

## సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్

వెల్దండ: మర్చి 20 ( ప్రజాదర్బార్) కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మ కంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా వెల్దండ కేంద్రానికి చెందిన గోరటి నాగ మ్మ కు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమానికి శుక్రవారం గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ భూమి పూజ కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకం ఇండ్లు లేని నిరుపేదల పాలిట ఒక గొప్ప వరమని అ న్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎర్ర శ్రీనివాస్ ముదిరాజ్,వార్డు సభ్యులు రమేష్,శేఖర్,నాయకులు పుల్లయ్య,పురుషోత్తం చారి,ఆనంద్,శ్రీనివాస్, మట్ట భరత్ గౌడ్,కొండల్,తదితరులు పాల్గొన్నారు .



# పేదోడి సొంతింటి కళ నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం

## ఇళ్ళు లేని పేదలకు అందరికీ ఇందిరమ్మ ఇళ్ళు

పజాదర్బార్ ప్రతినిధి కడ్తాల్ మార్చ్ 20:పేదల సొంతింటి కలను నేరవేర్చేందుకే రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభించిందని ఇల్లు లేని ప్రతి పేద వారికీ ఇల్లు ఇస్తుందని టిపిసిసి సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ అన్నారు.కల్వకుర్తి నియోజక వర్గం లో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ఆధ్వర్యం లో ఇండ్లు లేని అర్హులైన ప్రతి పేద వారికీ ఇండ్లు మంజూరు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని రాష్ట్రంలో జరుగుతున్న ఇందిరమ్మ రాజ్యం తెచ్చిన ఘనత ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కే దక్కుతుందని ప్రజా పాలన లో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని ఆయన పెర్కోన్నారు. ఈ మేరకు నిన్న గోవిందపల్లి తండా గ్రామ పంచాయతి లో నిర్మాణం పూర్తి చేసినా బానావత్ స్వరూప, పాత్లావత్ లక్ష్మి నాయక్ గార్ల ఇండ్ల గృహప్రవేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో



గ్రామ సర్పంచ్ సబావట్ జాను రమేష్ నాయక్ ఉప సర్పంచ్ కేతావత్ రతన్,హిరాసింగ్ నాయక్, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిచ్య నాయక్, పాక్స్ డైరెక్టర్ వెంకటేష్ మాజీ సర్పంచ్ రాములు నాయక్ మరియు వార్డు సభ్యులు సికిందర్ భాస్కర్ నీలా జ్యోతి జోగ్య చిట్టి గ్రామ పెద్దలు మన్య నాయక్ సైలాల్ తులసిరామ్ నిరంజన్ లాలా హనుమ మల్లేష్ కృష్ణ వెంకట్ సురేష్ ముని తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంపీ ఈటెల రాజేందర్ జన్మదిన వేడుకలు,



ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, మార్చి,20, మనసున్న మహారాజు ప్రజల మనిషి మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ జన్మదిన వేడుకలు శుక్రవారం వారి నివాసంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీ ఈటెల రాజేందర్ జన్మదిన వేడుకల్లో పాల్గొని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పూల బొకే అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన 282 చింతల్ డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ రాజసధానంద్, మరియు డివిజన్ నాయకులు సీనియర్లు తదితరులు పాల్గొన్నారు,

# మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన కుంజా సూర్య

మంగపేట మార్చి 20 (ప్రజాదర్బార్):ములుగు జిల్లాలోని కన్నాయిగూడెం మండలంలోని రాజన్న పేట గ్రామంలో "యునైటెడ్ వే అఫ్ హైదరాబాద్ "సంస్థ నుండి 20 లక్షలతో నిర్మించిన వాటర్ ప్లాంట్ ను కుంజా సూర్య ప్రారంభించారు. శు క్రవారం కన్నాయి గూడెం మండలంలోని రాజన్నపేట గ్రామంలో "యునైటెడ్ వే అఫ్ హైదరాబాద్" ( యుడబ్ల్యూహెచ్ ) సంస్థ నుండి రూ. 20 లక్షలతో నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించి మంత్రి సీతక్క తనయుడు రాష్ట్ర యువజన కాంగ్రేస్ కార్యదర్శి కుంజా సూర్య ఈ కార్యక్రమం కన్నాయిగూడెం మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు ఎండీ,అప్సర్ పాషా, మండల ఇంచార్జి (సర్పంచ్ )జాడి రాంబాబు, స్థానిక రాజన్నపేట సర్పంచ్ పోడెం నర్సింహారావు వార్డు మెంబెర్లు,ఆర్టిఏ రాష్ట్ర డైరెక్టర్ వసంత శ్రీనివాస్ యాదవ్ ,రాజన్నపేట పంచాయతీ కార్యదర్శి,కన్నాయిగూడెం మండల కాంగ్రేస్ నాయకులు, జిల్లా నాయకులు, వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులు, మండల యూత్ కాంగ్రేస్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, తదితర నాయకులు,గ్రామ కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళ నాయకురాళ్లు, పాల్గొన్నారు.



# ప్రపంచ పిచ్చుకల, అటవీ దినోత్సవం, నిర్వహించిన ఎర్రగుంట విద్యార్థులు

అన్నపురెడ్డిపల్లి, మార్చి 20 (ప్రజాదర్బార్) అశ్వరావుపేట నియోజకవర్గం అన్నపురెడ్డిపల్లి మండలం ఎర్రగుంట ఉన్నత పాఠశాల విద్యార్థులు శుక్రవారం ప్రపంచ పిచ్చుకల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మార్చి 20 న ప్రపంచ పిచ్చుకల దినోత్సవం, మార్చి 21న ప్రపంచ అటవీ దినోత్సవం, మార్చి 22న ప్రపంచ నీటి దినోత్సవం లను పురస్కరించుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎర్రగుంట ఎన్జీసీ విద్యార్థులు మరియు స్కౌట్స్ గైడ్స్ శాంతినగర్ నుండి రజబలి నగర్ వరకు ప్రకృతి విహారయాత్రను నిర్వహించారు. పాఠశాల నేషనల్ గ్రీన్ కాప్స్ మరియు భారత్ స్కౌట్స్ & గైడ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ట్రెక్కింగ్ క్యాంపును పెద్దిరెడ్డిగూడెం ఉప సర్పంచ్ వేముల నరేష్ జెండా ఊపి శాంతినగర్ లో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి ఉండేటి ఆనందకుమార్ హాజరైనారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సైన్స్ ఆఫీసర్ సంపత్ కుమార్ జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ సతీష్ కుమార్, జిల్లా క్వాలిటీ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ నాగరాజశేఖర్, విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు. మార్గ మధ్యలో అనేక రకాల పక్షులను, చెట్లను, సీతాకోక చిలుకలను, తడి నేలలో ఉండే జంతుజాలాన్ని వీక్షించడం జరిగింది. తద్వారా మన అటవీ




ప్రాంతంలోని జీవ వైవిధ్యాన్ని అవగాహన చేసుకొనే అవకాశం లభించింది. పాఠశాల గ్రీన్ కార్ప్స్ ఇంచార్జి ఉపాధ్యాయులు మోతుకూరి పద్మ, సునావత్ బాలు, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా జాయింట్ సెక్రటరీ నక్కా భారత మాత, పాఠశాల గైడ్ కెప్టెన్ ఎలదండి శాంత కుమారి, స్కౌట్ మాస్టర్ బోడ వెంకటేశ్వర్ రావు లు విద్యార్థులను నాలుగు గ్రూపులుగా చేసి ప్రకృతి వీక్షణ మరియు ట్రెక్కింగ్ నిర్వహించారు. ఈ పాఠశాల బృందం రజబలినగర్ చేరుకోగానే గ్రామస్థులు డప్పు వాయిద్యాలతో వీరికి స్వాగతం పలికారు. రజబలినగర్ అటవీ ప్రాంతంలో విద్యార్థులు నిధి అన్వేషణ ఆటను ఆడారు. అనంతరం మండల విద్యాశాఖధికారి ఆనంద కుమార్ మాట్లాడుతూ జీవ వైవిధ్యం లో పిచ్చుకల ప్రాముఖ్యతను, ప్రస్తుతం వాటి ఉనికికి ప్రమాదం ఎలా ఏర్పడిందో తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాయులు ఉపాధ్యాయులు శంకర్ మహదేవన్, ఉపాధ్యాయులు బాబురావు, సుశీల, మోతిలాల్, జయరాం, వసుంధర, శ్రీలత, బాబూలాల్, బాల కృష్ణ, శిరీష పాల్గొన్నారు. జిల్లా సైన్స్ అధికారి సంపత్ కుమార్ మాట్లాడుతూ... అడవులు మానవ జీవనానికి ఎంతో ఉపయోగపడతాయని, పర్యావరణ సమతుల్యతకు అడవులు అత్యంత అవసరమని అన్నారు.

## ఫిర్యాదుదారునితో స్నేహపూర్వకంగా మాట్లాడి

# సమస్యను త్వరితగతిన పరిష్కరించాలి

### జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్. - చిన్న గూడూరు పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ.

మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మార్చి 20 (ప్రజాదర్బార్): పోలీస్ స్టేషన్కు ఫిర్యాదు చేయడానికి వచ్చిన ఫిర్యాదుదారునితో స్నేహపూర్వకంగా మాట్లాడి సమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలని జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ చిన్న గూడూరు స్టేషన్ హౌస్ ఆఫీసర్ కు స్టేషన్ సిబ్బందికి సూచించారు. శుక్రవారం మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ చిన్న గూడూరు పోలీస్ స్టేషన్ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, కార్యాలయం లోపలి పరిస్థితులను సమగ్రంగా పరిశీలించారు. స్టేషన్లో పనిచేస్తున్న ఎస్సై ప్రవీణ్ మరియు సిబ్బందికి విధి నిర్వహణలో క్రమశిక్షణ, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంపై పలు సూచనలు చేశారు. ముఖ్యంగా అక్రమ కార్యకలాపాలపై ఎలాంటి జోక్యం ఉండకూడదని, చట్టవరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లేదంటే క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అలాగే స్థానిక సర్పంచ్లతో పరస్పరం మాట్లాడి, గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటు అవసరంపై చర్చించారు. గ్రామ భద్రతలో భాగంగా సీసీ కెమెరాల ఏర్పాటు, నిర్వహణలో సర్పంచ్లు పూర్తి బాధ్యత తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా హెల్మెట్ వాడకం పై ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని, అవసరమైతే గ్రామాల్లో




తమతమ స్థాయిలో ప్రచారం చేపట్టాలని సూచించారు. జిల్లాలో నేరాల నియంత్రణ, రోడ్డు భద్రత మరియు ప్రజల రక్షణ కోసం పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు కొనసాగిస్తుందని ఎస్పీ తెలిపారు.

## రాష్ట్ర ప్రభుత్వం ఆశవర్కర్ల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలి..!

హుస్నాబాద్, మార్చి 20 ప్రజాదర్బార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచిన ఆశా వర్కర్లకు సంబంధించి వారి యొక్క న్యాయమైన డిమాండ్లు పరిష్కరించడంలో తీవ్రంగా విఫలం కావడం జరిగిందని బి ఎస్ పి నియోజకవర్గ ఇన్చార్జ్ పశ్చిమ రవీందర్ గౌడ్ ఆరోపించారు. కామారెడ్డి డిక్లరేషన్లు లో భాగంగా ఆశా వర్కర్లకు నెలకు 18 వేల జీతం పెంచుతామని, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తామని, రిటైర్మెంట్ బెనిఫిట్ సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ఆశా వర్కర్లు రాష్ట్రవ్యాప్తంగా రోడ్డెక్కి ధర్నాలు చేస్తున్న



ప్రభుత్వం కు చీమకుట్టినట్టు కూడా అనిపించడం లేదని, ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటూ అక్రమంగా అరెస్టులు చేస్తున్నారని, ప్రభుత్వం పద్ధతి మార్చుకోవాలని బిఎస్పి పార్టీ పక్షాన కోరడం జరుగుతుంది. ఆశా వర్కర్ల డిమాండ్ల కొరకు బీఎస్పీ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని ఆయన అన్నారు.

## పెద్దమ్మ తల్లి ఆలయంలో ఘనంగా హనుమాన్ భిక్ష కార్యక్రమం



నిజామాబాద్ మార్చ్ 20: ప్రజాదర్బార్ ప్రతినిధి: నగరంలోని ముబారక్‌నగర్ లో గల పెద్దమ్మతల్లి ఆలయంలో ఘనంగా నిర్వహించిన హనుమాన్ భిక్ష కార్యక్రమంలో నిజామాబాద్ నగర మేయర్ ఉమారాణి రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. భిక్ష లో భాగంగా నగర కార్పొరేటర్లు, స్థానిక ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై భక్తి శ్రద్ధలతో పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ ఉమారాణి రమేష్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రాంత ప్రజల శ్రేయస్సు, నగర అభివృద్ధి కోసం ప్రార్థనలు చేశారు. అనంతరం హనుమాన్ భిక్ష కార్యక్రమంలో భాగస్వామ్యమై భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం కార్పొరేటర్ మనోహర్, భోజన్న, పాల్గొన్నారు.

## మేడిపల్లిలో ఘనంగా నటభూషణ శోభన్ బాబు వర్ధంతి

మేడిపల్లి,మార్చి20 (ప్రజా దర్బార్) : ఆంధ్రుల అందాల నటుడు నటభూషణ శోభన్ బాబు వర్ధంతిని పురస్కరించుకొని మేడిపల్లిలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. శోభన్ బాబు సేవాసమితి ఆధ్వర్యంలో కుతాడి నర్సింహ్మ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా పుష్పాంజలి ఘటించారు. అనంతరం కొద్ది సేపు మౌనం పాటించి ఆయనకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన సేవాసమితి సభ్యులు శోభన్ బాబు తెలుగు సినీ రంగంలో చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. కుటుంబ కథా చిత్రాలలో తనదైన శైలిలో నటిస్తూ ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్ర వేశారని పేర్కొన్నారు. ఆయన నటించిన అనేక చిత్రాలు నేటికీ ప్రేక్షకులను ఆకట్టుకుంటూనే ఉన్నాయని, యువతకు కూడా ఆయన జీవితం ఆదర్శమని కొనియాడారు. అలాగే సమాజానికి ఆయన అందించిన సేవలను కూడా స్మరించుకున్నారు. సాధారణ వ్యక్తిత్వం, క్రమశిక్షణ, విలువలతో జీవించిన మహానటుడిగా శోభన్ బాబు గుర్తుండిపోతారని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో వెంకటరావు, సంతోష్ గౌడ్, వీరమణి, ఖాదర్ వలి, కరుణ్ తదితరులు పాల్గొన్నారు.



# రిటైర్డ్ ఉద్యోగులకు బడ్జెట్లో మొండి చేయి చూపిన ప్రభుత్వం

## - రాష్ట్ర కన్వీనర్ కోహెడ చంద్రమౌళి




హుజురాబాద్ /జమ్మికుంట ప్రతినిధి, మార్చి 20 (ప్రజా దర్బార్): 2024 మార్చి నుంచి రిటైర్మెంట్ అయిన 24,678 మంది ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావలసిన బకాయిలను ఈ బడ్జెట్ సమావేశంలో కేటాయిస్తారు అని ఎదురుచూసిన రిటైర్డ్ ఉద్యోగులకు ప్రభుత్వం మొండి చేయి చూపడం సరి అయినది కాదని రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ కోహెడ చంద్రమౌళి విమర్శించారు. రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అత్యవసర సమావేశం ఈరోజు తేదీ 20.03.2026 శుక్రవారం రోజున స్థానిక పెన్షనర్ భవన్లో జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షత వహించి మాట్లాడిన రాష్ట్ర కన్వీనర్ కోహెడ చంద్రమౌళి ప్రభుత్వాన్ని తీవ్రంగా దుయ్యబట్టారు. 2024 మార్చి నుంచి రిటైర్మెంట్ అయిన ఉద్యోగులు, ఉపాధ్యాయులకు బకాయిలు రాక రెండు సంవత్సరాలు గడిచినప్పటికీ వారికి రావలసిన బకాయిలు అందక తీవ్ర మనోవేదకు గురై అనారోగ్యం పాలవుతూ ఇఎంఐ లు కట్టలేక, బిడ్డల పెళ్లిలు చేయలేక, సొంత ఇల్లు నిర్మించుకోలేక అనేక ఇబ్బందులు పడుతూ మానసిక్షోభకు గురి అవుతూ, అనారోగ్యం పాలవుతూ ఇప్పటివరకు 250 కి పైగా రిటైర్డ్ ఉద్యోగులు చనిపోయినప్పటికీ ప్రభుత్వంలో చలనం లేదని అన్నారు. వీరికి రావలసిన బకాయిల కోసం అనేక ఉద్యమాలు చేసి,నిరసన కార్యక్రమాలు చేసి, నిరాహార దీక్షలు, ధర్నాలు, ఆందోళన కార్యక్రమాలు, చలో అసెంబ్లీ ముట్టడి వంటి అనేక కార్యక్రమాలను వృద్ధాప్యంలో చేసినప్పటికీ ఈ ప్రభుత్వంకి చలనం లేదని, మొండిగా వ్యవహరిస్తున్నటువంటి ప్రభుత్వ మీద రిటైర్డ్ అయిన ఉద్యోగులు ఉపాధ్యాయులు అందరూ తిరుగుబాటు చేయాల్సినటువంటి సమయం వచ్చిందని అన్నారు. 6 గ్యారెంటీలు, 420 హామీలతో ప్రభుత్వం ప్రజలను మోసగించి ముఖ్యంగా ఉద్యోగ, ఉపాధ్యాయులను మోసగించి గద్దెనెక్కినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాల్సిన సమయం వచ్చిందని దుయ్యబట్టారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ బడ్జెట్ సమావేశంలో తనకున్న కమిటెడ్ బడ్జెట్లో రిటైర్మెంట్ అయిన ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు రావలసిన బకాయిలను ఏక మొత్తంగా వడ్డీతో సహా చెల్లించాలని అసెంబ్లీలో ఉన్న ప్రతిపక్ష నాయకులు( ప్రభుత్వాన్ని డిమాండ్ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకిశాల ప్రభాకర్ రావు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతినెల 700 కోట్లను విడుదల చేసినప్పటికీ అవి ఏమవుతున్నాయో తెలియని పరిస్థితి ఏర్పడిందని, రిటైర్మెంట్ అయిన ఉద్యోగులకు ఒక్క పైసా కూడా రావడం లేదని అన్నారు. ప్రభుత్వ వెంటనే మా సమస్యను దృష్టిలో పెట్టుకొని మేము చనిపోక ముందే మాకు రావాల్సిన బకాయిలను ఇప్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు గద్దె జగదీశ్వర చారి, కోశాధికారి కనపర్తి దివాకర్, కె.ప్రభాకర్, వంగ సుధాకర్, కిషన్, బుర్ర సుధాకర్, బూరుపెల్లి రవీందర్, ఆనందం, శ్రీనివాస్, జి.రవీందర్ తదితరులు హాజరైనారు.

# టీడబ్ల్యూ జేఫ్ తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షుడిగా ఇరుగు సైదులు నియామకం...



తుంగతుర్తి (ప్రజాదర్బార్) తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) తుంగతుర్తి నియోజకవర్గ సమావేశం తుంగతుర్తి లోని రిటైర్డ్ టీచర్స్ భవనంలో నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు పాల్వాయి జానయ్య,జిల్లా ఉపాధ్యక్షులు వంగాల వెంకన్న,ఆధ్వర్యంలో తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షుడిగా ఇరుగు సైదులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఇరుగు సైదులు మాట్లాడుతూ నాఎన్నికకు సహకరించిన జర్నలిస్టులకు కృతజ్ఞతలు తెలిపారు. యూనియన్ బలోపేతానికి నావంతు కృషి చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఒరుగంటి శ్రీనివాస్,మండల అధ్యక్షులు గుండగాని రాము, ప్రభాకర్, ఉపాధ్యక్షులు రామకృష్ణ,సీనియర్ జర్నలిస్టులు తడకమల్ల సురేష్,యాకన్న, షేక్ జానీ,ఎనగందుల అశోక్ తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు...

# హిందూ స్మశాన వాటికలో చెత్త డంపింగ్ యార్డును తొలగించాలని ముఖ్యమంత్రి కి ఎమ్మెల్యే వినతి



అల్వాల్, మార్చి 20 (ప్రజాదర్బార్) : మచ్చ బొల్లారం హిందూ స్మశానవాటికలో జరుగుతున్న చెత్త డంపింగ్‌పై స్థానికుల నిరసనను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తీసుకెళ్లారు. శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసి, చెత్త డంపింగ్ యార్డ్‌ను హిందూ స్మశానం నుండి మరో ప్రాంతానికి తరలించాలని ఎమ్మెల్యే కోరారు. జిల్లా యంత్రాంగం, మున్సిపల్ అధికారులను పలుమార్లు ప్రత్యామ్నాయ స్థలాల కోసం కోరినా, అలాగే హైకోర్టు మరియు జాతీయ మానవ హక్కుల కమిషన్ ఆదేశాలు ఉన్నప్పటికీ సమస్యకు పరిష్కారం లభించలేదని తెలిపారు. దీనితో తానే ముందడుగు వేసి జేఏసీ నాయకులు, స్థానికులతో కలిసి పలు ప్రాంతాలను పరిశీలించి, డైరీ ఫారం రోడ్ సమీపంలోని మిలిటరీకి చెందిన ఖాళీ స్థలాన్ని గుర్తించినట్లు వెల్లడించారు. ఆ స్థలాన్ని చెత్త డంపింగ్ కోసం కేంద్ర ప్రభుత్వంతో బదలాయింపు చేసుకొని, ప్రస్తుతం స్మశానవాటికలో జరుగుతున్న డంపింగ్‌ను పూర్తిగా నిలిపివేసి సుమారు 50 కాలనీల ప్రజలను రక్షించాలని ముఖ్యమంత్రిని అభ్యర్థించారు. మచ్చ బొల్లారం ప్రజలను చెత్త సమస్య నుండి విముక్తి కల్పించేందుకు అన్ని స్థాయిలలో కృషి కొనసాగిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

# చేవెళ్ల లో మేకల మండీ ప్రారంభం

చేవెళ్ల, మార్చి 19(ప్రజాదర్బార్ ): రైతులు గొర్రెల పెంపకదారులకు ఈ మేకల మండీ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. చేవెళ్ల పట్టణ కేంద్రంలో చేవెళ్ల మున్సిపల్ చైర్మన్ దేవర సమతా వెంకటరెడ్డి, వైస్ చైర్మన్ రాములు గౌడ్, మాజీ సర్పంచ్,15వ వార్డు కౌన్సిలర్ శైలజా ఆగిరెడ్డి చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ రాములు, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ తదితర కౌన్సిలర్ల తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,రైతులు మేకలు,గొర్రెల పెంపకదారులకు ఈ మేకల మండీ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. మధ్యవర్తులపై ఆధారపడకుండా రైతులు నేరుగా తమ పశువులను విక్రయించుకునే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాల ద్వారా పశుసంవర్ధక రంగానికి మరింత ప్రోత్సాహం అందిస్తున్నామని చెప్పారు. మండీ ఏర్పాటుతో స్థానికులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని,ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థకు కూడా తోడ్పాటు కలుగుతుందని వారు అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు,రైతులు,నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ బడ్జెట్ ....రైతు పక్షపాతి బడ్జెట్ ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు



బోనకల్ మార్చి 20 ప్రజాధర్ ప్రతినిధి బోనకల్, : శాసనసభలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రవేశ పెట్టిన బడ్జెట్ పై లిమధిర నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్‌లి,లిరాయన్నపేట సర్పంచ్ కర్నాటి రామా కోటేశ్వరరావులి హర్షం వ్యక్తం చేశారు.. కాంగ్రెస్ ప్రభుత్వ బడ్జెట్ తెలంగాణ ఆర్థిక వ్యవస్థ పునర్జీవనానికి పునాది వేసిందని ఆనందించారు.. రాష్ట్రాన్ని పునర్నిర్మించుకో వడం పై దృష్టి పెట్టారని అందుకే డాంబికాలకు పోకుండా వాస్తవిక దృక్పథంతో బడ్జెట్ ను రూపొందించారని పేర్కొన్నారు.. ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్లో వ్యవసాయ శాఖ కు 23,179 కోట్ల రూపాయలు, విద్యుత్ శాఖ కు 21,285 కోట్లు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు రు 7,430 కోట్లు, రాజీవ్ విద్య వికాస్ నికి రు 6000 వేల కోట్లు, వైద్య ఆరోగ్య శాఖ కు 13,674 కోట్లు ఎస్సీ, ఎస్టీ బీసీల సంక్షేమానికి పెద్ద యెత్తున నిధులు కేటాయించిన ప్రభుత్వం, 6 గ్యారంటీల అమలుకు పద్దులో అధిక మొత్తం కేటాయించారన్నారు.. . అందుకే విద్య వైద్యం వ్యవసాయ సాగునీటి రంగాల అభ్యున్నతి సంక్షేమ అభివృద్ధిని సహకారం చేసే దిశగా సీఎం రేవంత్ రెడి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వడివడిగా అడుగులు ముందుకు వేస్తుందని వివరించారు..

# విద్యా రంగానికి ఈ బడ్జెట్ లో మొండి చేయి

## తపస్ జిల్లా అధ్యక్షులు కూర సంగమేశ్వర్

వికారాబాద్ జిల్లాప్రతినిధి, మార్చి20(ప్రజాదర్బార్) 2026-27 బడ్జెట్ లో విద్యారంగానికి తీరని అన్యాయం జరిగిందని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు కూర సంగమేశ్వర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇది దశ దిశ చూపలేని తెలంగాణ బడ్జెట్ అని చెప్పారు.ఈ ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదించిన రూ. 3,24,234 కోట్ల బడ్జెట్ లో విద్య, మానవ వనరులకు కేటాయించింది 26,674 కోట్లు మాత్రమే అన్నారు. ఇది మొత్తం బడ్జెట్లో 8.2%. ఉదయం అల్పాహారం, ఇంటర్ వరకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన మంచిదే అయినా గత సంవత్సరం కంటే రూ 3,566 కోట్లు అదనంగా కేటాయించినప్పటికీ పెంచిన మొత్తం బ్రేక్ ఫాస్ట్, ఇంటర్ వరకు మధ్యాహ్న భోజన పథకం విస్తరణ, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు విటన్నిటి కోసం సరిపోకపోవచ్చునన్నారు. అన్ని పాఠశాలల్లో మౌలిక వసతుల మెరుగుదల గురించి, మధ్యాహ్నభోజనం నాణ్యత పెంపుగురించి అదనపు నిధుల కేటాయింపు ప్రస్తావన పట్టించుకోలేదని,గత సంవత్సరం 7.58 శాతం కేటాయించగా, ఈ సంవత్సరం 8.22 శాతం కేటాయించారన్నారు. విద్యకు 15% కేటాయిస్తామని మేనిఫెస్టోలో పేర్కొన్న హామీ వరుసగా 3వ బడ్జెట్లో కూడా నెరవేరలేదు.అసలు పి ఆర్ సి, డి ఏ పెండింగ్ బిల్స్ పై శ్రద్ధ లేకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వం నియమించిన విద్యా కమిషన్ సూచన చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ ను సమీక్షించి కనీసం 18శాతం కేటాయించాలని టిపియుయున్ డిమాండ్ చేస్తుందన్నారు.ఉద్యోగుల ఆరోగ్య పథకానికి రూ 1056 కోట్లు కేటాయింపును స్వాగతిస్తున్నా అవి దారి మళ్లకుండ చూడాలన్నారు . ఉద్యోగుల ఆరోగ్య పథకానికి అయ్యే ఖర్చు మొత్తం రూ రాష్ట్ర ప్రభుత్వమే భరించి ఉద్యోగులకు, పెన్షనర్లకు వారిపై ఆధారపడిన కుటుంబ సభ్యులకు డిజిటల్ హెల్త్ కార్డులపై నగదు రహిత వైద్యం అందించాలని,ఆ నిధులకు మరికొన్ని జోడించాలని, తెలంగాణ పీఆర్సీ అమలు గురించి



గానీ, అదనపు నిధుల కేటాయింపు గురించి గానీ పెండింగ్ బిల్స్,డిఏ లు నిర్లక్ష్యం చేయడం సరైనది కాదన్నారు. ఇప్పటికే పిఆర్సీ అమలు 33 నెలలు ఆలస్యమైందని,ఆరు నెలల్లో మంచి పిఆర్సీ అమలు చేస్తామని మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోకపోవడం దారుణమన్నారు.

# సింగరేణి గనుల్లో రంజాన్ వెలుగులు

## కార్మిక లోకానికి జీఎం ఎం. షాలేమ్ రాజు శుభాకాంక్షలు

కొత్తగూడెం, మార్చి 20/ ప్రజా దర్బార్ క్రమశిక్షణ, దాతృత్వం మరియు సోదరభావానికి ప్రతీక అయిన రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని సింగరేణి కాలరీస్ కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేమ్ రాజు అధికారులకు, కార్మికులకు మరియ్ు వారి కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.నల్లబొగ్గు గనిలో నైతిక విలువల పరిమళంఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నెల రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలతో భక్తిశ్రద్ధలతో గడిపిన ముస్లిం సోదరులందరికీ ఈ ఈద్-ఉల్-ఫితర్ పండుగ సుఖసంతోషాలను ప్రసాదించాలని ఆకాంక్షించారు. “సింగరేణి సంస్థ ఒక గొప్ప కుటుంబం వంటిదని, ఇక్కడ అన్ని మతాల వారు కలిసిమెలిసి పండుగలు జరుపుకోవడం మన ఐక్యతకు నిదర్శనం” అని ఆయన కొనియాడారు. రంజాన్ మాసం నేర్పిన క్రమశిక్షణ మరియు ఆత్మనిగ్రహం కేవలం ప్రార్థనలకే పరిమితం కాకుండా, వృత్తి ధర్మంలో కూడా ప్రతిబింబించాలని పిలుపునిచ్చారు. అల్లాహ్ కరుణాకటాక్షాలతో కార్మికులందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని, గనుల్లో రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని ఆకాంక్షించారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం వర్ధిల్లాలని, పేదరికాన్ని పారద్రోలేలా ప్రతి ఒక్కరూ త్యాగనిరతిని చాటాలని కోరారు.కొత్తగూడెం ఏరియాలోని వివిధ




గనులు, విభాగాల్లో పనిచేస్తున్న ముస్లిం కార్మికులు ఈ రంజాన్ వేడుకలను ఘనంగా జరుపుకోవాలని, ఈ పండుగ అందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని జీఎం షాలేమ్ రాజు ప్రత్యేకంగా ఆకాంక్షించారు

# 25 వేల నగదు పోగొట్టుకున్న వృద్ధురాలు

### - తక్షణమే స్పందించిన బ్లూకోట్ పోలీసులు- పోగొట్టుకున్న నగదును తిరిగి అప్పగించిన సీఐ దోమల రమేష్

(మధిర మార్చి 20 ప్రజాదర్బార్ ప్రతినిధి మధిర పట్టణం ఎస్సీ కాలనీకి చెందిన బిదారమల్ల కనకమ్మ(70)బిశుక్రవారం ఉదయం పట్టణంలోని ఆకృతి వస్త్ర దుకాణం సమీపంలోని ఓ కొట్టు వద్ద టీ తాగేందుకు వెళ్లి తిరిగి వెళ్ళిపోయింది. తను వెంట తీసుకొచ్చుకున్న రూ. 25వేల నగదు పోగొట్టుకుంది. ఈ విషయాన్ని గుర్తించి టీ షాపు వద్ద కు వచ్చి విచారించినప్పటికి డబ్బులు దొరకలేదు. దీంతో బిమధిర పట్టణ సిఐ దోమల రమేష్ కు ఫిర్యాదు చేయడంతోబి స్పందించిన ఆయన బ్లూకోట్ సిబ్బంది బాణావత్ కొండ, హోంగార్డ్ మధు తక్షణమే స్పందించి సిసి కెమెరా ఫుటేజ్ ల ఆధారంగా వృద్ధురాలు పోగొట్టుకున్న నగదు రోడ్డుపై పడి ఉండగా తీసుకున్న వ్యక్తిని గుర్తించి సదరు బినగదును తీసుకువచ్చి పోలీస్ స్టేషన్లో వృద్ధురాలు కనకమ్మకు సీఐ దోమల రమేష్ ఎస్సై నవిత బ్లూ కోర్ట్ కానిస్టేబుల్ కొండ హోంగార్డ్ మధు లతో కలిసి అప్పగించారుబి. వృద్ధురాలు పోగొట్టుకున్న నగదును తక్షణమే స్పందించి రికవరీ చేసిన కానిస్టేబుల్ లను సీఐ అభినందించారు.




## నాగిళ్ల ఎస్సీ కాలనీలో నీటి నిల్వతో జనం ఇక్కట్లు.. పల్లెటి జగన్



మాడ్గుల మార్చి19 (ప్రజాదర్బార్ ) మండలం లోని నాగిళ్ళ గ్రామపంచాయతీలో ఎస్సీ కాలనీలో వర్షం పడితే చిత్తడిగా మారుతుందనిఐదు సంవత్సరాల నుంచి జనం ఇబ్బందులు పడుతున్న ఎవరు పట్టించుకోవడంలేదని రంగారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ మోర్చా వైస్ ప్రెసిడెంట్ పల్లెటి జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఎస్సీ కాలనీలో గ్రామ సర్పంచ్ లేదా అధికారులు తక్షణమే చర్య తీసుకొని పనులను చేపట్టాలని ఆయన అన్నారు. ఎస్సీ కాలనీలో ఎస్సీలు నడుచుకుంటూ బజార్ కి వెళ్దామంటే కూడా ఫోలేని పరిస్థితిలో ప్రజలు ఉన్నారని తక్షణమే చర్య తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## పేదిరిపాడ్ లో ఇఫ్తార్ విందు



మద్దూర, మండల్, మార్చి 20 (ప్రజా దర్బార్)మద్దూర: పెదిరిపాడ్ గ్రామంలో శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు కరణం, సురేష్ రావు, సదానంద రెడ్డి, ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ సందర్భంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు అనంతరం ముస్లిం సోదరులతో రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు కార్యక్రమంలో, కరణం సురేష్ రావు, సదానంద రెడ్డి ఎండి అలీ, ఎండి సద్దాం, ఎండి ఖాజా హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు,

## ప్రజల గుండెల్లో నమ్మకంగా నిలిచిన మహా నాయకుడు ఎంపీ ఈటల రాజేందర్

అల్వాల్, మార్చి 20 (ప్రజాదర్బార్) : వెనుకడుగు అనే మాట తెలియని పోరాట యోధుడు, ప్రజల గుండెల్లో నమ్మకంగా నిలిచిన నాయకత్వం, ఒక్కడే నిలబడ్డా, నిజం కోసం పోరాడే ధైర్యం ఉన్న నాయకుడు ఈటెల రాజేందర్ అని అల్వాల్ సర్కిల్ బిజెపి నాయకులు అన్నారు. శుక్రవారం మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ జన్మదినం సందర్భంగా శామీర్పేటలోని ఆయన నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా శాలువ కప్పి, కలిసి పూల మొక్క అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చింతల మాణిక్య రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు డి వెంకటేష్, సూర్య, శ్రీనివాస్ వర్మ, సాయి, మల్లికార్జున గౌడ్, వినయ్, మల్లికార్జున్ యాదవ్, మోహన్, శ్రీనివాస్ రాజు, చంద్రశేఖర్ యాదవ్, బిజెపి ఓబీసీ మోర్చా ప్రచార కార్యదర్శి మోయి సుజాత, తదితరులు పాల్గొన్నారు.

# యువత నైపుణ్యాలను పెంపొందించుకోవాలి: జిల్లా కలెక్టర్ రాజర్షి షా..



ప్రజాదర్బార్ ఆదిలాబాద్ ప్రతినిధి మార్చి20: మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా యువత నైపుణ్యాలను పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని టీటీడీసీ భవనంలో 'తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్' ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం యువతకు ఉపాధి కల్పించాలనే దృఢ సంకల్పంతో 'టాస్క్' ద్వారా ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. విద్యార్థులకు, నిరుద్యోగులకు కార్పొరేట్ సంస్థల్లో ఉద్యోగాలు పొందేందుకు అవసరమైన టెక్నికల్, నాన్-టెక్నికల్ కోర్సులలో ఇక్కడ ఉచితంగా శిక్షణ ఇవ్వబడుతుందని, ?అలాగే, కమ్యూనికేషన్, సాఫ్ట్ స్కిల్స్, ఇంటర్వ్యూలను ఎలా ఎదుర్కోవాలనే అంశాలపై నిష్ణాతులైన వారిచే శిక్షణ ఇప్పించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని యువత ఈ ఉచిత, నైపుణ్య శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధికల్పన అధికారి మిల్కా, ఈడియం బండి రవి, టాస్క్ మేనేజర్ సాయి, బోధన సిబ్బంది, యువతీ యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# చింతకాని మండలంలో మార్క్‌ఫెడ్ కొనుగోలు కేంద్రం ఏర్పాటు... అంబటి, కిలారు



ప్రజా దర్బార్ చింతకాని మార్చి 20....(ప్రతినిధి) చింత కాని మండల సహకార సంఘం తరపున మార్క్‌ఫెడ్ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసినట్లు మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు తెలిపారు.గత వారంలో అంబటి వెంకటేశ్వరరావు, రైతు సంఘ నాయకులతో కలిసి తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకి, అలాగే వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లారు. వారి సానుకూల స్పందనతో చింతకాని మండల కేంద్రంలో మార్క్‌ఫెడ్ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కేంద్రం ద్వారా రైతులు పండించిన మొక్కజొన్న పంటను ప్రభుత్వ ఆధ్వర్యంలో కొనుగోలు చేసి, గిట్టుబాటు ధర కల్పించబడుతుందని అంబటి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు చింతకాని సర్పంచ్ కిలారి మనోహర్ బాబు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారుఈ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసినందుకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి రైతు సంఘ నాయకులు మరియు అంబటి వెంకటేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు

# వైద్య సేవల్లో అలసత్వం సహించం

## - పర్వతగిరి పీహెచ్‌సీపై ఆకస్మిక తనిఖీ - ఇద్దరు సిబ్బందికి షోకాజ్ నోటీసులు సేవల నాణ్యతపై కఠిన హెచ్చరిక:-కలెక్టర్ సత్య శారద



పర్వతగిరి ప్రజాదర్బార్ మార్చి 20: పేద ప్రజలకు అందించే వైద్య సేవల్లో ఎలాంటి నిర్లక్ష్యాన్నీ ఉపేక్షించబోమని జిల్లా కలెక్టర్ డా. సత్య శారద స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పర్వతగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆసుపత్రిలో వైద్య సేవలు, సిబ్బంది హాజరు, ఔషధాల లభ్యత, పరిశుభ్రత, రికార్డు నిర్వహణపై సమగ్రంగా పరిశీలించారు. విధులకు గైర్హాజరైన సీనియర్ అసిస్టెంట్ తిరుపతికి, విధుల్లో అలసత్వం ప్రదర్శించిన హెల్త్ సూపర్వైజర్ వసంతకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు.రోగులతో ప్రత్యక్షంగా మాట్లాడి సేవలపై అభిప్రాయాలు తెలుసుకున్న కలెక్టర్, అత్యవసర విభాగం సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు. మందుల కొరత లేకుండా తగిన స్టాక్ ఉంచాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఆసుపత్రి మరుగుదొడ్లలో నీటి సమస్యపై మెడికల్ అధికారులను తీవ్రంగా హెచ్చరించిన కలెక్టర్, ప్రతి రెండు గంటలకు ఒకసారి శుభ్రత నిర్వహించి రికార్డు నమోదు చేయాలని సూచించారు. వేసవి నేపథ్యంలో రోగులకు త్రాగునీటి సౌకర్యం కల్పించాలని, ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు.ప్రజారోగ్య పరిరక్షణకు ప్రభుత్వం భారీగా నిధులు ఖర్చు చేస్తోందని, అందుకు తగిన విధంగా వైద్య సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగి సంతృప్తిగా వెళ్లేలా సేవల నాణ్యత పెంచాలని స్పష్టం చేశారు. ఈ తనిఖీలో జిల్లా వైద్యాధికారి సాంబశివరావు, తహసిల్దార్ వెంకటస్వామి, ఎంపీడీవో శంకర్, మెడికల్ ఆఫీసర్లు ఉదయ్ రాజ్, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట: కట్కూరి దేవేందర్ రెడ్డి



పరకాల ప్రజాదర్బార్ మార్చి20: ముస్లింల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం నిరంతరం ఎల్లప్పుడు కృషి చేస్తుందని అందులో భాగంగానే రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశానుసారంగా పరకాల పట్టణ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ పరకాల మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి పరకాల మండల పరిధిలోని అన్ని గ్రామాల ముస్లింల పేద ప్రజల మహిళలకు వృద్ధులకు రంజాన్ తోఫాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ముస్లింల పట్ల ఎంతో విస్మయం చెందిందని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ముస్లింలకు పెద్దపీట వేస్తూ వారికి నాలుగు శాతం రిజర్వేషన్ కూడా కల్పించినందున ముస్లిం విద్యార్థులకు దోహదపడిందని, అభ్యసిస్తూ ముస్లింలకు అండగా నిలుస్తుందని ఎల్లప్పుడూ ముస్లింలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా కృషి చేస్తుందని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు సీనియర్ నాయకులు మైనార్టీ నాయకులు పెద్దలు పాల్గొన్నారు.

# జంగావ్‌లో పశువులకు గాలి కుంటు నివారణకు భారీ టీకా కార్యక్రమం

జైనూర్,ప్రజాదర్బార్ న్యూస్, మార్చ్ 20: పశువుల ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యతనిస్తూ జైనూర్ మండలంలోని జంగావ్ గ్రామంలో గాలి కుంటు (అంటువ్యాధి) నివారణ కోసం విస్తృత టీకా కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. గ్రామంలోని మొత్తం 345 పశువులకు టీకాలు అందించి వ్యాధి వ్యాప్తిని అరికట్టేందుకు పశువైద్య శాఖ చురుకైన చర్యలు చేపట్టింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ పశువులకు సమయానికి టీకాలు వేయడం ద్వారా గాలి కుంటు వంటి ప్రమాద కర అంటు వ్యాధులను పూర్తిగా నియంత్రించవచ్చని తెలిపారు. రైతులు తమ పశువుల ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండి, ప్రభుత్వం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు మండల పశువైద్య అధికారి డాక్టర్ మురళీకృష్ణ,వెటర్నరీ అసిస్టెంట్ ఆర్. సికిందర్,పశువైద్య సిబ్బంది ప్రకాష్, రాజన్న,గ్రామ రైతులు పాల్గొన్నారు.



# రాష్ట్ర బడ్జెట్లో బీసీలకు మరోసారి అన్యాయం

## బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు ఆవేదన

ప్రజా దర్బార్ నేరేడుచర్ల  రాష్ట్ర సభ్యులు ప్రవేశపెట్టే బడ్జెట్ బీసీలకు మరొకసారి తీరని అన్యాయం జరిగిందని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయ నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం నాడు ఆయన సూర్యాపేట జిల్లా నేరేడుచర్లలో బీసీ కార్యాలయంలో విడుదల చేసిన పత్రిక ప్రకటనలో..... గత శాసనసభ ఎన్నికల సందర్భంగా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ మేరకు ప్రతి బడ్జెట్లో బీసీలకు 20 వేల కోట్లు కేటాయిస్తామని ఐదు సంవత్సరాల కాలంలో లక్ష కోట్ల రూపాయలు బీసీల అభివృద్ధి ఖర్చు చేస్తామని జ్యోతిరావు పూలే సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి బీసీల అభ్యర్థికి పాటుపడతామని హామీ ఇచ్చి ఉన్నారని అంతేకాకుండా బీసీల అభివృద్ధి కొరకు 21 హామీలు ఇవ్వడం జరిగిందని అందులో ఏ ఒక్క హామీ కూడా అమలు కాకపోవడం దురదృష్టకరమని ఆయన అన్నారు  బడ్జెట్లో బీసీలకు వాటా లేకపోతే..... బీసీలను మోసం చేసినట్లేనని కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇది మూడవ వార్షిక బడ్జెట్ అని ఇప్పటికీ బీసీల కొరకు 60 వేల కోట్లు ఖర్చు చేయాల్సి ఉండగా కేవలం 5000 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని అది కూడా బతుకమ్మచీరలు బీసీ విద్యార్థుల స్కాలర్షిప్లకు మాత్రమే ఖర్చు చేశారని బతుకమ్మ చీరలు ఖర్చు కూడా బీసీ ల కు కేటాయించిన నిధుల నుంచి ఖర్చు చేయడం దుర్మార్గమని, ఈ బడ్జెట్ లో బీసీలకు 50 వేల కోట్లు కేటాయించాలని, కేటాయించడమే కాకుండా నిధులు విడుదల చేసి పూర్తిగా బీసీల అభ్యున్నతికి ఖర్చు చేయాలని,బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్లతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో ఇటీవల తహసీల్దార్,ఆర్డిఓ మరియు కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నాలు, నిరసన ప్రదర్శనలు నిర్వహించిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు  2014లో రాష్ట్ర బడ్జెట్ ఒక లక్ష కోట్లుగా ఉండేది అని 2026 నాటికి మూడు లక్షల ఇరవై నాలుగు వేల కోట్లకు పెరిగిందని అయితే అదే నిష్పత్తిలో బీసీల అభివృద్ధిపై ఖర్చు పెరగలేదని ఇది సాధారణ లోపం కాదని నిర్మాణాత్మకమైన అన్యాయమని సంఖ్యలు పెరిగినా న్యాయం జరగకపోతే అభివృద్ధికి అర్థం ఏముంటుందని కేటాయింపులు ఘనంగా ఉంటూ ఖర్చు మాత్రం శూన్యం గా ఉండడాన్ని ఆయన దుయ్యబట్టారు బీసీలకు కేటాయించిన నిధులు 100% విడుదల



చేయాలని జ్యోతిరావు పూలే సబ్ ప్లాన్ అమలు చేయాలని బీసీ కార్పొరేషన్ కనీసం 50 వేల కోట్లు కేటాయించాలని స్వయం ఉపాధిపథకాలను పునరుద్ధరించాలని కులవారి లబ్ధిదారుల డేటా విడుదల చేయాలని జనాభా నిష్పత్తిలో బీసీలకు బడ్జెట్ వాటా ఇవ్వాలని బీసీలను కేవలం ఓటు బ్యాంకు గా  ఉపయోగించడం ఇకనైనా ఆపాలని ఆయన విజ్ఞప్తి చేశారు

# గ్రామంలో పైభాగ నీటి నిల్వ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన

చింతపల్లి, మార్చి 20 (ప్రజా దర్బార్): చింతపల్లి మండలంలోని హరిజనాపురం గ్రామంలో ప్రజలకు రక్షిత తాగునీటి సరఫరా అందించేందుకు లక్ష్యంగా నూతన పైభాగ నీటి నిల్వ ట్యాంక్ నిర్మాణ పనులకు ఈరోజు ఘనంగా శంకుస్థాపన జరిగింది. గ్రామ పరిధిలో నీటి కొరత సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం మంజూరు చేసిన ఈ ట్యాంక్ నిర్మాణానికి స్థానిక ప్రజాప్రతినిధులు మరియు అధికారులు కలిసి శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ టీ. రామకృష్ణ మాట్లాడుతూ, గ్రామంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా తాగునీటి సరఫరాను మెరుగుపరచడానికి ఈ ట్యాంక్



ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. పనులను నిర్దిష్ట గడువులో పూర్తి చేసి, త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ టీ. రామకృష్ణ, ఉప సర్పంచ్ కె. లక్ష్మయ్య, వార్డ్ సభ్యులు, మిషన్ భగీరథ ఏఈ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పశువులను తరలిస్తున్న వాహనదారుల నుంచి పోలీసులని చెప్పి డబ్బు వసూలు

కొండపాక (ప్రజాదర్బార్) మార్చ్ 20:  పశువులను తరలిస్తున్న వాహనదారుల నుంచి పోలీసులని చెప్పి డబ్బు వసూలు చేసిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. ట్రైనీ ఐపీఎస్ అధికారి ఆయేషా ఫాతిమా, కుకునూరు పల్లి ఎస్ఐ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం....జగిత్యాల జిల్లాకు చెందిన పశువుల వ్యాపారి తన వ్యాపార రీత్యా కోరుట్ల నుండి కొండ మడుగు గ్రామ అంగడికి పశువుల (బర్రె )అమ్మకానికి డ్రైవర్ తో పాటు వ్యాపారి వస్తున్న క్రమంలో మార్గమధ్యంలో కొండపాక మండల పరిధిలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామ శివారులో ఫార్చునర్ కార్ లో వచ్చిన నలుగురు దుండగులు వాహనాన్ని అడ్డుకొని అందులో నుండి ఇద్దరు వ్యక్తులు కిందికి వచ్చి పోలీసులని నమ్మించి ఎస్ఐ, సిఐలు కారులో ఉన్నారని చెప్పి పశువులను అక్రమంగా ఎక్కడికి తరలిస్తున్నారని బెదిరించారని తెలిపారు. పోలీస్ స్టేషన్కు తీసుకు రమ్మని వారి నుండి 50 వేలు డిమాండ్ చేయగా వారి నుండి 17వేల రూపాయలు ఫోన్ పే ద్వారా మిగతా 17వేల రూపాయలు నగదు  తెలిపారు. గజ్వేల్ ఎసిబి నరసింహులు, సీఐ రవిరాజు సూచన మేరకు 24 గంటల్లో నిందితులను పట్టుకొని వారి నుండి ఒక ఫార్చునర్ కార్, ఒక మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు.



# పశువులకు గాలికుంటు టీకాలు వేయించాలి



దౌల్తాబాద్, మార్చి 20 (ప్రజాదర్బార్ ):పశువుల్లో గాలికుంటు వ్యాధి నివారణకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత టీకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోనాయిపల్లి సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్  అన్నారు. దౌల్తాబాద్ మండలం కోనాయిపల్లి గ్రామంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్  ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న గేదలు, ఆవులకు గాలికుంటు వ్యాధి రాకుండా ముందస్తు జాగ్రత్తగా టీకాలు వేయించుకోవాలని రైతులకు సూచించారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఈ టీకా కార్యక్రమాన్ని రైతులు వినియోగించుకొని పశువుల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు. అలాగే పశువుల్లో వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే సమీప పశువైద్య అధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ సిబ్బంది నర్సింలు, శామయ్య , వార్డ్ సభ్యులు స్వామిగౌడ్ ,పిట్ల స్వామి, కుర్మ స్వామి, రైతులు, తదితరులు పాల్గొన్నారు

# పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలి:ఎస్సై ఎస్.చిరంజీవి

నాగారం ప్రజాదర్బార్: (మార్చి 20) పిల్లల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని స్థానిక ఎస్సై ఎస్.చిరంజీవి తల్లిదండ్రులను కోరారు. శుక్రవారం ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ఇంటర్ విద్యార్థులకు పరీక్షలు ముగిసిపోయాయని, హై స్కూల్ విద్యార్థులకు ఒంటిపూట బడులు నడుస్తున్నందున విద్యార్థులు కాలువలు,చెరువులు బావులలోకి వెళ్లకుండా చూసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులదేనన్నారు. సరదాల కోసం ఈతకు వెళ్లి ఈత రాకున్నా ప్రమాదవశాత్తు కాలువలోకి వెళ్లి ప్రమాదాన్ని కొని తెచ్చుకోవద్దన్నారు. మైనర్లకు, పిల్లలకు వాహనాలను ఇవ్వవద్దని తల్లిదండ్రులకు సూచించారు. త్రిబుల్ రైడింగ్ తో మితిమీరిన వేగంతో రీల్స్ కోసం వెళ్లి ప్రమాదాలకు బారిన పడవద్దని కుటుంబాలకు గుండె కోత మిగిల్చవద్దన్నారు. గంజాయి, మత్తు పదార్థాలకు మద్యానికి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు.మత్తు కోసం యువత బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దన్నారు.చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని చదువుతోనే జీవితంలో మార్పు సాధ్యమవుతుందని ఉన్న ఒక జీవితంలో క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి సమాజానికి మేలు జరిగే విధంగా ఉన్నతమైన విద్యను అభ్యసించి ఉద్యోగాలు చేస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని గ్రామానికి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకుని రావాలని విద్యార్థులకు పిలుపు ఇచ్చారు.

# బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించాలి భక్తులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా చర్యలు తీసుకోవాలి

## జిల్లా అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ -బ్రహ్మోత్సవాలపై అధికారులతో సమీక్ష సమావేశం



హుజరాబాద్/ ఇల్లందకుంట ప్రతినిధి, మార్చి 20 (ప్రజాదర్బార్): అపర భద్రాద్రి ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో ఈనెల 27 నుండి జరగబోయే శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు ఈనెల 27 తేదీ నుండి ఏప్రిల్ 7 వరకు జరగబోయే శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలపై కరీంనగర్ జిల్లా అధికారులు హుజురాబాద్ డివిజన్ పరిధిలోని అన్ని శాఖల అధికారులతో జిల్లా అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో ఇల్లందకుంట తాసిల్దార్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీరామనవమి రోజు భక్తులు వేల సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉన్నందున భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మంచినీటి శానిటేషన్ టాయిలెట్స్ సదుపాయం ఎండాకాలం ఉన్నందున మంచినీటి సదుపాయం భక్తులకు అందేలా చూసుకోవాలని ఆర్ అండ్ బి వారు భారీకేట్లతోపాటు రోడ్డు మరమ్మతులు చేపట్టాలని సూచించారు విద్యాశాఖ ప్రత్యేకమైన ట్రాన్స్ఫార్మర్స్ ఏర్పాటు చేసుకొని ఎలక్ట్రీషన్ సమస్య తలెత్తకుండా చూసుకోవాలన్నారు పోలీసులు ట్రాఫిక్ ఇబ్బంది తలెత్తకుండా పార్కింగ్ లో భారీ కేరళ ను ఏర్పాటు చేయాలని మండపం ఆవరణలో ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగేలా చూడాలన్నారు కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ శ్రీరామనవమికి బ్రహ్మోత్సవాలపై కలెక్టర్ నిధుల నుండి 10 లక్షల రూపాయలు దేవాదాయ నిధులకు ఇవ్వాలని కలెక్టర్ ను కోరారు జమ్మికుంట మిల్లర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని కోరారు కళ్యాణం, రథోత్సవం రోజులలో ఇల్లందకుంటలోవైన్ షాపులు బంద్ చేయాలని అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిపి వెంకటరమణ. ఆర్డిఓ రమేష్. ఎసిపి మాధవి. దేవాదాయ శాఖ ఏసి సుప్రియ. ఆలయ చైర్మన్ ఇంగిలే రామారావు. ఈవో కందుల సుధాకర్. తాసిల్దార్ భాస్కర్. ఎంపీడీవో పుల్లయ్య. సిఐ లక్ష్మీనారాయణ. ఎస్ఐ క్రాంతికుమార్ .జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ములుగు ప్రశాంత్. హుజురాబాద్ జమ్మికుంట కమిషనర్లు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జెసిబితో పగలు పూటే అక్రమ విసుక తవ్వకాలు -- అధికారుల నిర్లక్ష్యం బహిర్గతం

## మధ్యాహ్న సమయంలోనే విచ్చలవిడిగా తవ్వకాలు... పట్టించుకోని అధికారులు, ఆందోళనలో గ్రామస్థులు





చింతపల్లి, మార్చి 20: ప్రజాదర్బార్ చింతపల్లి మండలంలోని సాయిరెడ్డిగూడెం గ్రామ పరిధిలో అక్రమంగా విసుక తవ్వకాలు కొనసాగుతున్నాయి. ముఖ్యంగా మధ్యాహ్న సమయంలోనే ఒక జెసిబి సహాయంతో ఎలాంటి భయం లేకుండా విసుక తవ్వకాలు జరుపుతున్నారని స్థానికులు తెలిపారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా జెసిబి ద్వారా భారీ స్థాయిలో తవ్వకాలు చేయడం వల్ల పర్యావరణానికి నష్టం కలుగుతోందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా, ఈ అక్రమ కార్యకలాపాల వల్ల ప్రభుత్వానికి ఆదాయ నష్టం జరుగుతోందని ఆరోపిస్తున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం పై ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ విసుక తవ్వకాలపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. మరికొన్ని ఆధారాలతో మరో కథనం రేపటి మీ ప్రజాదర్బార్పత్రికలో మీ ముందుకు

# పవిత్రమైన మాసం " రంజాన్ "



దుబ్బాక, మార్చి 20( ప్రజా దర్బార్) అతి పవిత్రమైన మాసం రంజాన్ మాసం అని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రంజాన్ మాసం పవిత్రత, నియమ నిష్ఠలు, దాన ధర్మాల ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఉపవాస దీక్షల ద్వారా మనస్సును, ఆలోచనలను పవిత్రం చేసుకునే ఈ పవిత్ర మాసం ప్రతి ఒక్కరికి ఆత్మశుద్ధి, సహనం, సేవాభావం నేర్పుతుందని అన్నారు. సమాజంలో శాంతి, సౌహార్దం, సోదరభావం పెంపొందించే ఈ పవిత్ర పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం, ఆరోగ్యం, ఐశ్వర్యం నింపాలని ఆకాంక్షించారు. అన్ని మతాల ప్రజలు పరస్పర గౌరవంతో, ఐక్యంగా జీవించడం మన సంస్కృతి గొప్పతనమని ఆయన పేర్కొన్నారు. రంజాన్ సందర్భంగా ఉపవాస దీక్షలు ఆచరిస్తున్న ముస్లిం సోదర సోదరీమణుల ప్రార్థనలు సమాజానికి శాంతి, శ్రేయస్సు తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ పవిత్ర మాసంలో అవసరంలో ఉన్న వారికి సహాయం చేయడం, దాన ధర్మాలు చేయడం ద్వారా మానవత్వం మరింత బలపడుతుందని తెలిపారు. అంతేకాకుండా, రాష్ట్ర ప్రజలందరికీ రంజాన్ పర్వదినం శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ పండుగ ప్రతి ఇంట ఆనందం, సుఖశాంతులు నింపాలని ఆకాంక్షించారు.

# కమిషన్ల కోసం ప్రజల చేతుల్లో ప్రభుత్వం గుండు సున్నా పెడుతుంది..

ప్రజాదర్బార్ ఆదిలాబాద్ ప్రతినిధి మార్చి20: కమిషన్ల కోసం తెలంగాణ ప్రజల చేతుల్లో గుండు సున్నా పెట్టిందాని ఇలాంటి మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వంతో ప్రజలు తీవ్రంగా నష్టపోవడం జరుగుతుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ వాళ్ళ కోసం కమిషన్ బడ్జెట్ తప్ప ప్రజల సంక్షేమ బడ్జెట్ కాదని మాజీ మంత్రి జోగు రామన్న పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలను రైతులను మహిళలను ఉద్యోగులను యువతను మోసం చేసేలా ఉందన్నారు. ప్రతి కులస్తులకు కార్పొరేషన్ ప్రకటిస్తామని బీసీ ఎస్సీ ఎస్టీ మొండి చేయి చూపగా మైనార్టీలకు సైతం నామమాత్రంగా నిధులు కేటాంచడం చేయడం సిగ్గుచేటు అన్నారు. ఉద్యోగుల పిఆర్సి రిటైర్మెంట్ బెనిఫిట్స్ , జాబ్ క్యాలెండర్, ఇరిగేషన్ విద్యా విధానం, ఉద్యోగలు, విద్యలో సంస్కరణలు అన్ని బూటకం మాటలేనని ఇది ఒక దద్దమ్మ ప్రభుత్వమని మండిపడ్డారు.

# భారత సైన్యంలో నియామకానికి ఆన్లైన్ నమోదు దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం

## నియామక సంవత్సరం 2027

(ప్రజాదర్బార్/ మహబూబునగర్) భారత సైన్యంలో వివిధ కేటగిరీలలో నియామకానికి సంబంధించి ఆన్ లైన్ నమోదు దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైంది. అలాగే అగ్ని వీర్ కేటగిరీలలో అవివాహిత యువత కోసం నియామక నోటిఫికేషన్ 13 ఫిబ్రవరి 2026 నాడు ఙఙఙ.యశీఱఅఱఅఎఱఖుఅఖుతీఎ.అఱఎ.అఱ వెబ్ సైట్ లో విడుదలైంది. సికింద్రాబాద్ ఆర్మీ రిక్రూటింగ్ ఆఫీస్ పరిధిలోని తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల నివాసితుల నుండి దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నాయి. ఆ జిల్లాలు: ఆదిలాబాద్ భద్రాద్రి కొత్తగూడెం హనుమకొండ హైదరాబాద్ జగిత్యాల జనగాం జయశంకర్ భూపాలపల్లి జోగులాంబ గద్వాల కామారెడ్డి కరీంనగర్ ఖమ్మం కొమరం భీమ్ ఆసిఫాబాద్ మహబూబ్ నగర్ మెదక్ మహబూబాబాద్ మంచిర్యాల మేడ్చల్ మల్కాజిగిరి ములుగు నాగర్ కర్నూల్ నల్లగొండ నారాయణపేట నిర్మల్ నిజామాబాద్ పెద్దపల్లి రాజన్న సిరిసిల్ల రంగారెడ్డి సంగారెడ్డి సిద్దిపేట సూర్యాపేట వికారాబాద్ వనపర్తి వరంగల్ అండ్ యాదాద్రి జిల్లాల కు చెందిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డ్యూటీ టెక్నికల్ అగ్ని వేరు క్లర్క్ స్టోర్ కీపర్ టెక్నికల్ లకు( పదవ తరగతి), అగ్ని వీర్ ట్రేడ్స్ మెన్(8 వ తరగతి). అభ్యర్థులు తమ అర్హతల ఆధారంగా ఈ రెండు కేటగిరీలకు దరఖాస్తు చేసుకోవచ్చు. అగ్ని వీర్ కేటగిరిలకు గరిష్ట వయోపరిమితి 21 సంవత్సరాల నుండి 22 సంవత్సరాలకు పెంచబడింది. ఆన్లైన్ కామన్ ఎంట్రెన్స్ పరీక్ష( సి ఈ ఈ) ( తెలుగు సహా) నిర్వహించబడుతుంది. ఐటిఐ, డిప్లమా, ఎన్.సి.సి అర్హత కలిగిన అభ్యర్థులకు అదనపు మార్కులు ఉంటాయి. దర ఖాస్తులు కేవలం www.joinindianarmy. nic.in వెబ్ సైట్ ను తరచూ పరిశీలించాలి. మరిన్ని వివరాల కోసం సికింద్రాబాద్ ఆర్మీ 2 రిక్రూట్మెంట్ ఆఫీస్ ను 040- 27740059 నెంబర్ ద్వారా సంప్రదించవచ్చు. నియామక ప్రక్రియ పూర్తిగా ఆటోమేటెడ్, నిష్పక్షపాత, పారదర్శకంగా జరుగుతుంది. ఎవరైనా మధ్యవర్తులు లేదా మోసగాళ్లు ఉద్యోగం కల్పిస్తామని చెప్పినా నమ్మవద్దు. కేవలం కష్టపడి సిద్ధమవడం ద్వారా మాత్రమే మెరిట్ ఆధారంగా ఎంపిక జరుగు తుంది.

# మల్లన్న స్వామిని దర్శించుకున్న పెద్దపల్లి న్యాయమూర్తి




కొమురవెల్లి మార్చి 20 (ప్రజా దర్బార్) : సిద్దిపేట జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి మల్లన్న స్వామిని శుక్రవారం పెద్దపల్లి సివిల్ న్యాయమూర్తి పి.మంజుల కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలు, స్వామి వారి ప్రతిమ అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకుడు మహాదేవుని మల్లికార్జున్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టికెట్ తనిఖీలు రికార్డు స్థాయిలో 223.60 కోట్ల రూపాయల ఆదాయాన్ని నమోదు చేసిన దక్షిణ మధ్య రైల్వే

## ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి రైల్వే బోర్డు నిర్దేశించిన 221.08 కోట్ల లక్ష్యాన్ని సంవత్సరం ముగియడానికి 14 రోజుల ముందే అధిగమించిన జోన్



(ప్రజాదర్బార్ /హైదరాబాద్) దక్షిణ మధ్య రైల్వే టికెట్ తనిఖీలు రికార్డు స్థాయిలో 223.60 కోట్ల రూపాయల ఆదాయాన్ని నమోదు చేసింది. టికెట్ తనకిలో ఏ ఆర్థిక సంవత్సరంలోనైనా ఈ జోన్ నమోదు చేసిన అత్యధిక ఆదాయం ఇదే. ఇంతకు ముందు 2023-24 సంవత్సరం లో 220. 81 కోట్ల ఆదాయం అత్యుత్తమంగా నమోదయింది. టికెట్ లేని ప్రయాణం ముందుగా బుక్ చేయని లగేజీ మొదలైన వాటిపై నమోదైన కేసుల ద్వారా ఈ ఆదాయం అర్జించబడింది. ఈ జోన్ ప్రస్తుత సంవత్సరంలో 2025 అక్టోబర్ 18న ఒకేరోజులో టికెట్ తనకి ద్వారా 1.85 కోట్ల రికార్డు ఆదాయాన్ని కూడా సంపాదించింది. రైల్వేలలో టికెట్ల తనిఖీ అనేది టికెట్ లేని అలాగే సరైన ఆధారాలు లేకుండా చేసే ప్రయాణాలను అరికట్టడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఇది అలవాటుగా ప్రతినిత్యం టికెట్లు లేకుండా ప్రయాణం చేసే వారిని నిరోధిస్తూ బుకింగ్ విండోల ద్వారా టికెట్లు అమ్మకాలు పెరగడానికి దోహద పడుతుంది. రైలు ప్రయాణంలో అధికృత టికెట్ లేదా ప్రయాణ పత్రం కలిగి ఉండటం యొక్క ప్రాముఖ్యత గురించి సాధారణ ప్రజలలో అవగాహన కల్పించడానికి కూడా ఇది సహాయపడుతుంది. అంతేకాకుండా టికెట్ల తనకి చెల్లుబాటు అయ్యే టికెట్లతో ప్రయాణించడంలో ఉండే సౌలభ్యం అలాగే సౌకర్యం గురించి ప్రయాణికులకు మార్గ నిర్దేశం చేయడానికి అలాగే అవగాహన కల్పించడానికి కూడా తోడ్పడుతుంది. ప్రనికుల సౌకర్యాన్ని మెరుగుపరచడానికి అలాగే టికెట్లు అమ్మకాలను పెంచడానికి బుకింగ్ విండో తో పాటు టికెట్లు జారీ కోసం టికెట్లు టికెట్ వ్యవస్థ లో అనేక డిజిటల్ కార్యక్రమాలు ప్రవేశపెట్టబడ్డాయి. ఈ డిజిటల్ కార్యక్రమాలలో రైలు వన్ యాప్, బుకింగ్ కౌంటర్ ల దగ్గర ఏ టి వి ఎం లు, స్టేషన్లలో క్యూఆర్ కోడ్ల ప్రదర్శన వంటివి ఉన్నాయి. ఈ కార్యక్రమాలు టికెట్లను తనిఖీ చేసే సిబ్బంది యొక్క అభిప్రాంత కృషితో కలిసి టికెట్ల అమ్మకాలను గణనీయంగా మెరుగుపరిచి తద్వారా ప్రయాణికుల ఆదాయం పెరగడానికి దారితీసాయి. గతంలో ఏ ఆర్థిక సంవత్సరంలోనైనా మొదటిసారిగా టికెట్ తనిఖీలు 223 కోట్ల ఆదాయాన్ని దాటినందుకు మొత్తం వాణిజ్య విభాగాన్ని అధికారులను సిబ్బందిని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవ అభినందించారు. టికెట్ తనకి లేని అనేది ఒక పది ఇష్టమైన యంత్రాంగమని ఇది క్రమ రహిత ప్రయాణాలను అరికట్టడంలో సహాయపడుతుందని అలాగే నిజమైన రైలు ప్రయాణికులను విశ్వాసాన్ని పెంపొందించడంలో కూడా తోడ్పడుతుందని పేర్కొన్నారు.




# మైనార్టీలకు రంజాన్ తోఫా కిట్ల పంపిణీ

వెల్దండ మర్చి 20 (ప్రజాదర్బార్ :) తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో పేద ముస్లింలకు అందిస్తున్న రంజాన్ కిట్ల ను కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదేశాలతో శుక్రవారం వెల్దండ మండల కేంద్రం లో గ్రామ పంచాయతీ అవరణలో సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ రంజాన్ తోఫా కిట్ల ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రంజాన్ పండుగను ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బస్నమోని శ్రీను ముదిరాజ్,వార్డు సభ్యులు ముదిగొండ కవిత రమేష్,కిష్టాలు,మారేపల్లి మంజుల శ్రీను,శేఖర్, వెంకటేష్, మల్లీశ్వరి రంగనాథం,నాయకులు కొయ్యల పుల్లయ్య, ఈదులపల్లి శీను,తుంగ శీను, మట్ట భరత్ గౌడ్, మైనార్టీ నాయకులు అమిద్,రషీద్,కలీం,మన్సూర్ ఖలీల్,తదితరులు పాల్గొన్నారు

# ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు

రాయికోడ్ మండల్ మార్చి 20 ప్రజా దర్బార్: రాయికోడ్ మండల ముస్లిం సోదరులు, సోదరీమణులకు పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు చేవెళ్ల విట్టల్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఉపవాస దీక్షలు, ఆధ్యాత్మిక సాధనతో కూడిన రంజాన్ పర్వదినం సమాజంలో శాంతి, సౌహార్దం, సోదరభావాన్ని పెంపొందిస్తుందని ఆయన పేర్కొన్నారు. రంజాన్ మాసం మనలో సేవాభావాన్ని, పరస్పర సహకారాన్ని పెంపొందించే పవిత్రమైన కాలమని ఆయన అన్నారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు కలిసికట్టుగా పండుగను ఆనందంగా జరుపుకోవాలని, ప్రేమతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రంజాన్ పర్వదినం ప్రతి ఇంటిలో ఆనందం, ఐశ్వర్యం, ఆరోగ్యాన్ని నింపాలని ఆకాంక్షించిన బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు చేవెళ్ల విట్టల్ ప్రజలందరికీ మరోసారి శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజంలో ఐక్యత మరింత బలపడాలని ఆయన ఆకాంక్షించారు.